## విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార తెలుగు దినపత్రిక 'సంక్షేమ సాక్షి' లో విలేకరులుగా పనిచేయుటకు అని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాల నుండి బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి

సెల్ : 9951813334

E.mail : sankshemasakshi@mail.com



# సంక్షేమ సాక్షి

తెలుగు దిన పత్రిక

Printed and Published From : Kurnool | చీఫ్ ఎడిటర్ : కె.రాజేశ్వరి | శనివారం 07 మార్చి, 2026 | సంపుటి : 3 / సంచిక : 166 / పేజీలు : 8 / వెల : రూ.2/-


## వైకాపా ఆర్థిక విధ్వంసంతో...

# ఏపీ 30 ఏళ్లు వెనక్కి...

- గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల మేర అప్పులు మాపై ఉంచి వెళ్లింది
- రూ.35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు..మేము రూ.25 వేల కోట్ల బిల్లులు చెల్లించాం...
- జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది..ఈ పథకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది
- 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉన్న పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు
- న్యాయశాఖకు కూటమి ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి:** వైకాపా ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై శాసనసభలో ఆయన మాట్లాడారు. "గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల మేర అప్పులు మాపై ఉంచి వెళ్లింది. రూ.35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. మేము రూ.25 వేల కోట్ల బిల్లులు చెల్లించాం. వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నిధులు నిరుపయోగమయ్యాయి" అని అన్నారు. "జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఈ పథకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. న్యాయ శాఖకు కూటమి ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా కోర్టు భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి" అని పవన్ అన్నారు. వైకాపాలోని కొందరు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని పవన్ ఆరోపించారు.

## భారత్‌కు సూపర్....

# గుడ్ న్యూస్..!!

### పెట్రోల్ రేట్లపై నో టెన్షన్..

**నిలిచిపోయిన రష్యా ముడి చమురును కొనుగోలు చేసేందుకు ఇండియాకు గ్రీన్ సిగ్నల్**

- ఇండియా ఎలాంటి అడ్డంకులు లేకుండా తెచ్చుకునే అవకాశం దొరికింది
- ఈ విపత్కర పరిస్థితుల్లో గ్లోబల్ మార్కెట్ కుప్పకూలకుండా ఉండేందుకే...
- అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఈ కీలక నిర్ణయం....
- సముద్రంలో ఇప్పటికే లోడ్ అయ్యి ఆగిపోయిన షిప్‌లకు మాత్రమే వర్తిస్తుందని..
- కొత్తగా రష్యాకు ఆర్డర్లు ఇవ్వడానికి వీల్లేదని అమెరికా క్లారిటీ ఇచ్చింది..
- ఇరాన్ కావాలనే గ్లోబల్ ఎనర్జీ సప్లైని బందీగా మార్చాలని చూస్తోంది



మిడిల్ ఈస్ట్ యుద్ధం ముదురుతున్న వేళ భారత్‌కు అమెరికా నుంచి భారీ ఊరట లభించింది. ఆయిల్ క్రైసిస్‌తో టెన్షన్ పడుతున్న ఇండియాకు సూపర్ న్యూస్ చెప్పింది. సముద్రంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన రష్యా ముడి చమురును కొనుగోలు చేసేందుకు ఇండియాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

..2వ పేజీలో

## ఫలితాలు వచ్చేశాయ్..

### టాప్-10 ర్యాంకర్లు వీరే..

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ (UPSC) నిర్వహించిన సివిల్స్ (మెయిన్) – 2025 తుది




ఫలితాలు (UPSC Civils 2025 final Results) విడుదలయ్యాయి. ఈ ఫలితాలను యూపీఎస్సీ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ తుది పరీక్షలో 958 మంది క్వాలిఫై అయ్యారని, వీరిలో జనరల్ కేటగిరీ నుంచి 317 మంది ఉండగా.. ఈడబ్ల్యూఎస్ నుంచి 104, ఓబీసీ నుంచి 306, ఎస్సీ కేటగిరీ నుంచి 158, ఎస్టీ కేటగిరీ నుంచి 73 మంది చొప్పున ఉన్నట్లు యూపీఎస్సీ ప్రకటించింది. ఈ ఫలితాల్లో అనూజ్ అగ్నిహోత్రి, రాజేశ్వరి సువే, ఆకాన్ష్ ధుల్ తొలి మూడు ర్యాంకులతో (Civils 2025 Toppers) సత్తా చాటగా.. పలువురు తెలుగు విద్యార్థులు సివిల్స్‌లో మెరిశారు.

**సివిల్స్‌లో సత్తా చాటిన అభ్యర్థుల పూర్తి జాబితా ఇదే...**


**టాప్ 10 ర్యాంకర్లు వీరే..** అనూజ్ అగ్నిహోత్రి.. రాజేశ్వరి సువే ... అకాన్ష్ ధుల్... రాఘవ్ ఝున్‌ఝున్‌వాలా... ఇషాన్ భట్నాగర్... జినియా అరోడా... ఏఆర్ రజా మొహియిద్దీన్... పక్షల్ సెక్రటరీ... అస్థా జైన్... ఉజ్వల్ ప్రియాంక్

**సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీరే..** సివిల్స్ ఫలితాల్లో పలువురు తెలుగు విద్యార్థులు సత్తా

..2వ పేజీలో

## ఏపీ సర్కార్ సంచలన..

# నిర్ణయం..!!



### పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్..!

- 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ విధించనుంది
- దీనికి సంబంధించిన విధివిధానాలను 90 రోజుల్లో ఖరారు చేస్తాం
- పిల్లల మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించే దిశగా అడుగులు వేస్తోంది
- మొబైల్ ఫోన్లలో గంటల తరబడి గడపడం వల్ల విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు
- పిల్లల్లో మొబైల్ వ్యసనాన్ని అరికట్టడం ద్వారా వారిని తిరిగి ఆటపాటలు, పుస్తక పఠనం వైపు మళ్లించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది
- త్వరలోనే దీనిపై విద్యావేత్తలు, మనస్తత్వ నిపుణులతో చర్చించి అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసే అవకాశం ఉంది

ఏపీలో చిన్న పిల్లల సోషల్ మీడియా వాడకంపై ప్రభుత్వం సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ విధించనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను 90 రోజుల్లో ఖరారు చేస్తామని సీఎం చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇదే సమయంలో 13-16 లోపు పిల్లలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.

నేటి డిజిటల్ యుగంలో చిన్న పిల్లలు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు బానిసలవుతున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. పిల్లల మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కర్నాటక ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేస్తుండగా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కూడా అదే బాటలో పయనించనుంది. దీనికి సంబంధించి 90 రోజుల్లో విధివిధానాలు ఖరారు చేస్తామని అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇదే సమయంలో 13 – 16 లోపు పిల్లలకు సంబంధించి సోషల్

2 లో

## రాబోయే ఏడాదికి పోలవరం పూర్తి చేసి..

# జాతికి అంకితం చేస్తాం..!!


**రాష్ట్రంలో ఎలాంటి విభేదాలు లేకుండా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది**

**మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేస్తున్నారు..**

**గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్నారు**

"ప్రతిపక్ష హోదా ఎవరో ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలి. వారికి ప్రతిపక్ష హోదాకు తగ్గట్లుగా సీట్లు ఇవ్వలేదు. ఇప్పటికీ బాధ్యత లేకుండా వైకాపా వాళ్లు మాట్లాడుతున్నారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

- ఇష్టానుసారం అప్పులు చేసి ప్రజలపై భారం మోపారు
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. పథకాలు కొనసాగిస్తున్నాం..
- కేంద్రం సహకారంతో ప్రపంచం మెచ్చేలా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం
- అప్పటి ప్రభుత్వంపై పోరాడిన వారిలో చాలామందికి సీట్లిచ్చాం...
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సఖ్యతతో పనిచేస్తున్నాయి..
- ప్రతిపక్ష హోదా ఎవరో ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలి..: చంద్రబాబు



**అమరావతి :** రాష్ట్రంలో ఎలాంటి విభేదాలు లేకుండా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా శాసనసభలో చంద్రబాబు మాట్లాడారు. "గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్నారు. ఇష్టానుసారం అప్పులు చేసి ప్రజలపై భారం మోపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రీషెడ్యూల్ చేయించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. పథకాలు కొనసాగిస్తున్నాం. రాబోయే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. కేంద్రం సహకారంతో ప్రపంచం మెచ్చేలా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. మూడు పార్టీల్లోనూ చాలామంది కొత్త సభ్యులు వచ్చారు. అప్పటి ప్రభుత్వంపై పోరాడిన వారిలో చాలామందికి సీట్లిచ్చాం. నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని గెలిపించారంటే అది మాపై ప్రజల్లో ఉన్న నమ్మకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సఖ్యతతో పనిచేస్తున్నాయి. రాష్ట్రాన్ని గట్టెక్కించే బాధ్యత తీసుకొని ముందుకెళ్తున్నాం"



### ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను

# ప్రోత్సహిస్తాం..!!

- రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయి
- పీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే...
- ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోంది
- ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ అనే సంస్థకు భూములు కేటాయించాం... చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం...: మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు,ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మా న్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక



# భారత్‌కు సూపర్ గుడ్ న్యూస్..!!

**పెట్రోల్ రేట్లపై నో టెన్షన్.. నిలిచిపోయిన రష్యా ముడి చమురును కొనుగోలు చేసేందుకు ఇండియాకు గ్రీన్ సిగ్నల్**

**ఇండియా ఎలాంటి అడ్డంకులు లేకుండా తెచ్చుకునే అవకాశం దొరికింది ఈ విపత్కర పరిస్థితుల్లో గ్లోబల్ మార్కెట్ కుప్పకూలకుండా ఉండేందుకే...**

**అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఈ కీలక నిర్ణయం....సముద్రంలో ఇప్పటికే లోడ్ అయ్యి ఆగిపోయిన షిప్‌లకు మాత్రమే వర్తిస్తుందని..**

**కొత్తగా రష్యాకు ఆర్డర్లు ఇవ్వడానికి వీల్లేదని అమెరికా క్లారిటీ ఇచ్చింది....ఇరాన్ కావాలనే గ్లోబల్ ఎనర్జీ సప్లైని బందీగా మార్చాలని చూస్తోంది**


**మిడిల్ ఈస్ట్ యుద్ధం ముదురుతున్న వేళ భారత్‌కు అమెరికా నుంచి భారీ ఊరట లభించింది. ఆయిల్ క్రైసిస్‌తో టెన్షన్ పడుతున్న ఇండియాకు సూపర్ న్యూస్ చెప్పింది. సముద్రంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన రష్యా ముడి చమురును కొనుగోలు చేసేందుకు ఇండియాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**



పశ్చిమాసియాలో యుద్ధం ముదురుతున్న వేళ ఇండియాకు అమెరికా సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలుపై ఉన్న ఆంక్షలను సడలిస్తూ భారత్‌కు 30 రోజుల పాటు ప్రత్యేక మినహాయింపు ఇస్తున్నట్లు అగ్రరాజ్యం ప్రకటించింది. దీనివల్ల సముద్రంలో మార్గమధ్యలో చిక్కుకుపోయిన మిలియన్ల బ్యారెళ్ల రష్యా ఆయిల్‌ను ఇప్పుడు ఇండియా ఎలాంటి అడ్డంకులు లేకుండా తెచ్చుకునే అవకాశం దొరికింది. ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా మధ్య భీకర యుద్ధం జరుగుతుండటంతో మిడిల్ ఈస్ట్ నుంచి వచ్చే ఆయిల్ సప్లై చైన్ దారుణంగా దెబ్బతింది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి గుండా రావాల్సిన ముడి చమురుకు బ్రేక్ పడటంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం వచ్చే ప్రమాదం ఏర్పడింది. మన దేశానికి అవసరమైన ఆయిల్‌లో దాదాపు 40 శాతం అక్కడి నుంచే వస్తుండటంతో ఈ పరిణామం ఇండియాకు అతిపెద్ద తలనొప్పిగా మారింది. ఈ విపత్కర పరిస్థితుల్లో గ్లోబల్ మార్కెట్ కుప్పకూలకుండా ఉండేందుకే అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఇది కేవలం సముద్రంలో ఇప్పటికే లోడ్ అయ్యి ఆగిపోయిన షిప్‌లకు మాత్రమే వర్తిస్తుందని కొత్తగా రష్యాకు ఆర్డర్లు ఇవ్వడానికి వీల్లేదని అమెరికా క్లారిటీ ఇచ్చింది. ఇరాన్ కావాలనే గ్లోబల్ ఎనర్జీ సప్లైని బందీగా మార్చాలని చూస్తోందని.. దాన్ని అడ్డుకునేందుకే ఈ తాత్కాలిక మినహాయింపు ఇచ్చాం" అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ స్పష్టం చేశారు. రష్యాకు ఆర్థికంగా పెద్ద లాభం చేకూరకుండా కేవలం గ్లోబల్ మార్కెట్‌లో ఆయిల్ సప్లై ఆగకుండా చూసేందుకే ఈ డెసిషన్ తీసుకున్నామని ఆయన వెల్లడించారు. గతంలో అమెరికా ఆంక్షల భయంతో రష్యా నుంచి ఆయిల్ కొనడం తగ్గించిన ఇండియా తాజా పరిణామాలతో మళ్లీ రష్యా వైపు చూడక తప్పలేదు. అమెరికా తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో భారత్‌కు పెను ముప్పు తప్పినట్లైంది. పెట్రోల్, డీజిల్ కొరత రాకుండా సేఫ్ అయింది. మరి ఈ 30 రోజుల గడువు ముగిసిన తర్వాత యుద్ధం ఆగకపోతే ఇండియా తదుపరి వ్యూహం ఏంటన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం.. !!

**(మొదటిపేజి తరువాయి)** మీడియా వాడకంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఇప్పటికే పార్లమెంటులో




ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. చిన్న పిల్లల్లో పెరుగుతున్న సోషల్ మీడియా వ్యసనాన్ని అరికట్టడానికి జాతీయ స్థాయిలో చట్టం రావాలని ఆయన ఆకాంక్షించారు.

**నిషేధం వెనుక ఉన్న ప్రధాన కారణాలు...** చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తున్నాయి. మొబైల్ ఫోన్లలో గంటల తరబడి గడపడం వల్ల విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు. వడపోత లేని సోషల్ మీడియాలో పిల్లలు హానికరమైన, హింసాత్మకమైన కంటెంట్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. తెలియని వ్యక్తులతో పరిచయాలు, సైబర్ బుల్లింగ్ వంటివి పిల్లల భద్రతకు ముప్పుగా మారుతున్నాయి. కాగా పిల్లల్లో మొబైల్ వ్యసనాన్ని అరికట్టడం ద్వారా వారిని తిరిగి ఆటపాటలు, పుస్తక పఠనం వైపు మళ్లించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే దీనిపై విద్యావేత్తలు, మనస్తత్వ నిపుణులతో చర్చించి అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసే అవకాశం ఉంది.

## మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత

**అమరావతి:** శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ అస్వస్థతకు గురవ్వడంతో అక్కడి అధికారులు



అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది.

## బేర్ మళ్లీ వచ్చింది..
## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. ఒక్కరోజు తిరగక ముందే మళ్లీ బేర్ గుప్పిట్లోకి




వెళ్లాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 24,500 మార్కు దిగువన ముగిసింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం మున్ముందు మరింత తీవ్ర రూపం దాలుస్తుందన్న భయాలు సూచీలను పడేశాయి. 'అసలు కథ ఇప్పుడే మొదలైందంటూ' అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలు దీనికి ఆజ్యం పోశాయి. సెన్సెక్స్ ఉదయం 79,658.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,015.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఆరంభంలో ఓ మోస్తరు నష్టాల్లో కొనసాగిన సూచీ.. ఆఖర్లో మరింత అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంది. దీంతో ఇంట్రాడేలో 78,812.18 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1097 పాయింట్ల నష్టంతో 78,918.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 315.45 పాయింట్ల నష్టంతో 24,450.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 91.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86.98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..** ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం ఇప్పుడే ముగిసే సూచనలు కనిపించడం లేదు. అసలు యుద్ధం ఇప్పుడే మొదలైందంటూ అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇరాన్‌పై యుద్ధం విషయంలో టైమ్ లిమిట్ అంటూ ఏమీ పెట్టుకోలేదని వ్యాఖ్యానించడం యుద్ధం దీర్ఘకాలం కొనసాగొచ్చన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలతో చమురు ధరలు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగుతుండడం కూడా దిగుమతులపై ఆధారపడే మన దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయాలు నెలకొన్నాయి. ద్రవ్యోల్బణం, వృద్ధిపై భయాలు నెలకొన్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.3762 కోట్ల విలువైన షేర్లు విక్రయించినట్లు ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది. ఒక్క మార్చి నెల్లో రూ.21,436 కోట్ల విలువైన షేర్లను ఎఫ్ఐఐలు విక్రయించడమూ ప్రతికూల ప్రభావం చూపింది.

# ఫలితాలు వచ్చేశాయ్..!!

**(మొదటిపేజి తరువాయి)** చాటారు. జశ్వంత్ చంద్ర 23వ ర్యాంకుతో మెరవగా.. సృజన 55వ ర్యాంకు, భానోత్ లక్ష్మీ రచన 178, డీఎస్‌కే ప్రచేత్ 193, ఎస్ వర్షిత్ రెడ్డి 259, ఎం.పవన్‌కుమార్ రెడ్డి 297, వెలిమినేటి విక్రమసింహారెడ్డి 541, గుమ్మల శ్వేత 573, పల్లి ప్రమోద్ విష్ణు 640, గుమ్మల విజయసింహారెడ్డి 682, పోతుపురెడ్డి భార్గవ్ 738, పుడారి రాహుల్ 748, కుమ్మరి శ్రవణ్‌కుమార్ 768, అనిరుధ్ కత్తిమాని 786, కోరపోతుల శ్రీకర్‌రాజు 806, ఇస్లావత్ శ్రీరామ్ హర్ష 823, కట్టా ప్రత్యూష 908, గోగుల రాజశేఖర్ 920, గుగులోతు జితేందర్ నాయక్ 939వ ర్యాంకులతో తమ విశేష ప్రతిభను చాటారు.

**15 రోజుల్లోగా మార్కుల జాబితా...** కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్ సహా పలు సర్వీసుల్లో పోస్టుల భర్తీకి యూపీఎస్సీ ఏటా సివిల్స్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఎంపిక ప్రక్రియ




ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూ అనే మూడు దశల్లో జరుగుతుంది. గతేడాది సివిల్స్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. మే 25న జరిగిన ప్రిలిమ్స్‌లో సత్తా చాటిన వారికి 2025 ఆగస్టు 22 నుంచి 31 వరకు మెయిన్ పరీక్ష నిర్వహించారు. మెయిన్ పరీక్షలో అసాధారణ ప్రతిభను కనబరిచిన వారికి డిసెంబర్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు దశల వారీగా ఇంటర్వ్యూలను నిర్వహించి తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. ఈ పరీక్ష/నియామకాలకు సంబంధించి ఏదైనా సమాచారం లేదా స్పష్టత కోసం ఫెసిలిటేషన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వయంగా వెళ్లి గానీ లేదా 23385271/ 23381125/ 23098543 నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని యూపీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మార్కులను 15 రోజుల్లోపు తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొంది.

### ఆర్ఆర్‌బీ పారా మెడికల్ రాత పరీక్షల తేదీలు..
## మరో 2 రోజుల్లోనే అడ్మిట్ కార్డులు విడుదల

**రైల్వే రీజియన్లలో పారా మెడికల్ పోస్టుల భర్తీకి త్వరలో ఆన్‌లైన్ రాత పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను తాజాగా భారత రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) విడుదల చేసింది. ఈ మేరకు అధికారిక వెబ్‌సైట్‌లో సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లను పొందుపరిచింది..**

**హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో పారా మెడికల్ పోస్టుల భర్తీకి త్వరలో ఆన్‌లైన్ రాత పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు




సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను తాజాగా భారత రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) విడుదల చేసింది. ఈ మేరకు అధికారిక వెబ్‌సైట్‌లో సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లను పొందుపరిచింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి సిటీ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఇక పరీక్షకు 4 రోజుల ముందు వెబ్‌సైట్‌లో అడ్మిట్ కార్డులను అందుబాటులో ఉంచనున్నారు. కాగా ఆన్‌లైన్ రాత పరీక్షలు మార్చి 11, 12, 13 తేదీల్లో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశ వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో మొత్తం 434 పోస్టులను భర్తీ చేయనుంది. ఆన్‌లైన్ రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

### విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదిగ



ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. " మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచండి..

**రిఫైనరీలను కోరిన కేంద్ర ప్రభుత్వం**


పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన మార్కెట్‌లో అనిశ్చితి నెలకొంది. దీంతో వంటగ్యాస్ లభ్యతను నిర్ధరించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఎల్‌పీజీ



ఉత్పత్తిని పెంచాలని రిఫైనరీలను ఆదేశించింది. దేశీయ సరఫరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఈ ఎల్‌పీజీ ప్రభుత్వరంగ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు మాత్రమే విక్రయించాలని తన ఆదేశాల్లో పేర్కొంది. ఆ సరఫరాలు దేశీయ వినియోగదారులకు మాత్రమే చేరేలా చూడాలని ఆ మూడు సంస్థలకు సూచించింది. ఎల్‌పీజీని ఉత్పత్తి చేయడానికి కీలకమైన ప్రొపేన్, బ్యూటేన్‌ను పెట్రో కెమికల్ ప్రొడక్షన్ కోసం దారి మళ్లించవద్దని కేంద్రం రిఫైనరీలకు స్పష్టం చేసింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా దేశంలో ఎల్‌పీజీ గృహ విని యోగం గణనీయంగా పెరిగింది. ఈ ఇంధన అవసరాలు తీర్చుకునేందుకు 60 శాతం దిగుమతుల పైనే ఆధారపడాల్సిన పరిస్థితి. దాంతో అంతర్జాతీయంగా ధరలు పెరిగినా, రవాణాలో అంతరాయాలు ఏర్పడినా దేశీయంగా ఆ ప్రభావం కనిపిస్తుంటుంది.

## తిరుమల శేషాచల అడవుల్లో అగ్నిప్రమాదం

తిరుమల శేషాచల అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. కాకులమాను వద్ద



విండ్‌మిల్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్‌సర్క్యూట్ అయింది. దీంతో మంటలు చెలరేగాయి. అటవీ ప్రాంతం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఘటనాస్థలికి చేరుకున్న అటవీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం కారణంగా పలు చెట్లు కాలిపోయాయి

## మహిళలే తమ శక్తి సామర్థ్యాలు పెంచుకుని
# పురోగతి సాధించాలి

**సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనాచౌదరి**

**విజయవాడ మార్చి 06 సంక్షేమ సాక్షి:** సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి వివిధ రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళా






దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా భవానీ ఐలాండ్ లో సుజనా ఫౌండేషన్ మహిళల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తి లో మినీ ఇండియా గా పేరొందిన పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలోనే పశ్చిమ నియోజకవర్గం లోని కొండ ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాలలో పర్యటించి సమస్యలు.తెలుసుకున్నానన్నారు. పశ్చిమ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి చాలా కార్యక్రమాలు చేపట్టానన్నారు. తనకున్న సమయాన్ని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తున్నానని తెలిపారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని పేర్కొన్నారు. విద్యా, వైద్య రంగాలలో ప్రభుత్వం తో పాటు సుజనా ఫౌండేషన్, తో పాటు వివిధ సంస్థల సహకారంతో పలు కార్యక్రమాలు.నిర్వహిస్తున్నాను అన్నారు. మహిళలు 50 శాతం మంది రాజకీయాల్లోకి రావాలని, అపుడే మహిళా శక్తి దేశానికి వినియోగించ వచ్చుని సూచించారు. మహిళలు రిజర్వేషన్ల మీద ఆధారపడకుండా ప్రతిఒక్కరు తమ శక్తి సామర్థ్యాల ద్వారా అన్ని రంగాలలో పురోగతి సాధించాలని.పిలుపునిచ్చారు. రూరల్, తో పాటు అర్బన్ మహిళలకు , డ్వాక్రా మహిళలకు సరైన మార్గదర్శకం లేనందునా వారికి వివిధ వృత్తులలో సుజనా ఫౌండేషన్ ద్వారా శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో దూసుకు వస్తున్నా ఏ ఐ కి పోటీగా విలేజ్ ఇంటెలిజెన్స్ వీ ఐ ను అలవర్చుకుని సాధికారత సాధించాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ మహిళా దినోత్సవ వారోత్సవాల లో ఎమ్మెల్యే సుజనా చౌదరి గారు మంచి కార్యక్రమం ఏర్పాటు చేశారని కొనియాడారు. సమాజంలో మహిళా శక్తి లేనిదే ప్రగతి లేదు అని భావించి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. సృష్టికి మూలం మహిళా కాబట్టి అవకాశాలు కూడా మహిళలకు సమానంగా వస్తున్నాయన్నారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగితే జాతీయ స్థాయిలో పారిశ్రామిక వృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే ఆకాంక్ష తో ఎమ్మెల్యే సుజనా చౌదరి పని చేస్తున్నారన్నారు. ఆయనకు ఎమ్మెల్యే పదవి కంటే 47 వేల ఓట్లకు పైగా ఆధిక్యంతో గెలిపించిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నపుంచి కొండ ప్రాంత ప్రజల కష్టాలకు చెక్ పెట్టేందుకు వివిధ చర్యలు చేపట్టారని తెలిపారు. నాయకులకు కొంత మందికి మనీ ఉంటుంది కానీ మనసు ఉండదు. కానీ సుజనా గారికి మనీ, మనసు రెండూ ఉన్నందున పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెట్టారని కొనియాడారు. దుర్గ గుడి అభివృద్ధి తో పాటు పాత బస్తీ అభివృద్ధికి సైతం ఆయన మార్కుతో పని చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెస్ట్ ను బెస్ట్ చేస్తానని చెప్పి అందుకు అనుగుణంగానే నంబర్ 1 గా నిలబెట్టారని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు శాఖ, కార్పొరేషన్, ఆటో డ్రైవర్లు, జర్నలిస్టులతో పాటు వివిధ విభాగాలకు చెందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి, కలెక్టర్ లు మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారిణి సుహాసిని, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## మూడు ముక్కలాట..
# మునిగిపోతున్న కార్యకర్త..!

**కోడూరు రాజకీయంలో ఆహ్వానాలమంట**

**రైల్వే కోడూరు మార్చి 06 సంక్షేమ సాక్షి:** ఆ గట్టునుంటావా నాగన్న..ఈ గట్టుకొస్తావా నాగన్న" అన్న చందంగా తయారైంది రైల్వే కోడూరు నియోజకవర్గ రాజకీయ




ముఖచిత్రం. నిన్నటి వరకు ఒక వెలుగు వెలిగిన నేతలు, నేడు మారుతున్న సమీకరణాలతో కార్యకర్తలను అయోమయంలో నెట్టేస్తున్నారు. ప్రధానంగా ముగ్గురు కీలక నేతల మధ్య నలుగుతున్న సామాన్య కార్యకర్త పరిస్థితి ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు అధికార పార్టీ బలం, మరోవైపు కూటమి వ్యూహాలు, ఇంకోవైపు అంతర్గత విభేదాలతో కోడూరు రాజకీయం మూడు ముక్కలాటను తలపిస్తోంది.సీనియర్ల అసంతృప్తి.. అందని ఆహ్వానాలునియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరినా, కీలక నేతల మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన కీలక ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు సంబంధించి నియోజకవర్గంలోని సీనియర్ నేతలకు కనీసం సమాచారం కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాజిని విశ్వేశ్వర నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి వంటి హేమాహేమీలకు ఆహ్వానాలు అందలేదని వారి అనుచరవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన తమను విస్మరించడంపై సీనియర్ క్యాడర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ?వర్గపోరులో నలుగుతున్న క్యాడర్ కోడూరు రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు ఒక వింత పరిస్థితి నెలకొంది. ఒకవైపు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తన పట్టు నిలుపుకునే ప్రయత్నం చేస్తుంటే, మరోవైపు బత్యాల చెంగల్రాయుడు వర్గం తమదైన శైలిలో రాజకీయ వ్యూహాలు రచిస్తోంది. అటు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చుట్టూ ముసురుతున్న వివాదాలు, ఇటు సొంత పార్టీలోని వర్గపోరు మధ్య సామాన్య కార్యకర్త బలిపశువు అవుతున్నాడు. ఏ నాయకుడి వెంట వెళ్తే ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని కార్యకర్తలు భయపడుతున్నారు. ఒక నాయకుడితో ఫోటో దిగితే మరో నాయకుడు కన్నెర్ర జేసే పరిస్థితి ఉండటంతోగ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం మౌన వ్రతం పాటిస్తోంది.కూటమి ధర్మం ఒకవైపు, వ్యక్తిగత ఆధిపత్య పోరు మరోవైపు వెరసి కోడూరు రాజకీయం రసకందాయంలో పడింది. సీనియర్లను కలుపుకోకుండా, కేవలం కొన్ని వర్గాలకే ప్రాధాన్యత ఇస్తుండటంతో క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం జరుగుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరి ఈ మూడు ముక్కలాట ఎటు దారితీస్తుందో,ఈ గట్టున ఉన్న కార్యకర్త ఆ గట్టుకు ఎప్పుడు దూకుతాడో వేచి చూడాల్సిందే.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**డోన్/నంద్యాల మార్చి 06సంక్షేమ సాక్షి :** ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా కొత్త బురుజు గ్రామానికి వెళ్లే గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల వెంట చెత్త కుప్పలు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ వాటిని తక్షణమే తొలగించి శుభ్రతను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉన్నందున కొత్త బురుజు గ్రామం పూర్తిగా శుభ్రంగా, సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ విభాగం వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నందున పరిశుభ్రత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ సదుపాయాల కోసం బీఎస్ఎన్ఎల్ ద్వారా 26 కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రదేశాల్లో కూల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపులో తాగునీరు, ఆర్వో వాటర్, ప్లాస్టిక్ గ్లాసులు, డస్ట్ బిన్ లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.జిల్లా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని





జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డోన్ ప్రాంతం మైనింగ్, హార్టికల్చర్ మరియు నీటి కొరత ప్రాంతంగా గుర్తింపు పొందినందున మొదటి స్టాల్ లో ఈ అంశాలను ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో అరటి సాగు సహా ఇతర ప్రధాన పంటల వివరాలను కూడా ప్రదర్శించాలన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా బెలుం గుహలు మరియు వాల్మీకి గుహల గురించి వివరాలు, వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి స్టాల్‌ను జిల్లా మరియు డోన్ ప్రాంత ప్రత్యేకతలపై, రెండవ స్టాల్‌ను వెంగలంపల్లె గ్రామ అభివృద్ధిపై, మూడవ స్టాల్‌ను సాసా కార్యక్రమంపై, నాలుగవ స్టాల్‌ను పి4 బంగారు కుటుంబం పథకంపై ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి స్టాల్ వద్ద వివరణ ఇచ్చేందుకు ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను మాత్రమే నియమించి, వారి పేర్లను ముందుగానే ఎస్పీకి సమర్పించాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం పొలాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ సమయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ మరియు వ్యవసాయ సహాయకుడు మాత్రమే అక్కడ ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నాలుగు అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని, కాన్వాయ్ లో కూడా రెండు అంబులెన్సులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లలో విద్యుత్ తీగలు, వైరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడ్ ను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కాన్వాయ్ కు మంచి స్థితిలో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టాలని ఆర్టీఓ సహా సంబంధిత అధికారులకు సూచించారు.

## కిడ్నీ పేషెంట్ కి ఆర్థిక సాయం అందించిన...
# మానవత సేవా సంస్థ

**తాళ్లపూడి మార్చి 06 సంక్షేమ సాక్షి :** రెండు కిడ్నీలు పాడైన డయాలసిస్ పేషెంట్ వేగేశ్వరపురం వాసి కంకిపాటి సుహాసినికు మెడిసిన్, వైద్య ఖర్చులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున



6 వేల రూపాయలు, జిల్లా ఉపాధ్యక్షులు వాసిబోయిన చంద్రయ్య గారు వెయ్యి రూపాయలు కలిపి మొత్తంగా 7 వేల రూపాయల ఆర్థికసాయం అంద జేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొ ట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు.వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ కష్టాల్లోనూ ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, వాసిబోయిన చంద్రయ్య, సనపల రాజశేఖర్, దుగ్గిరాల సూర్యనారాయణ, కొప్పాక వెంకటేశ్వరరావు, తైలం పోచారావు, కనకదుర్గ, అమ్మాణి, పోసిమల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల సతీష్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన
# చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 06 సంక్షేమ సాక్షి :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సింగారెడ్డి సతీష్ రెడ్డి కి ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ జూటూరు మారయ్య శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన



విలేకరుల తో మాట్లాడుతూ ప్రజా సేవలో సతీష్ రెడ్డి మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన అకుంఠిత దీక్ష, అంకితభావం మా అందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజల మనిషిగా,నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే గొప్ప నాయకుడిగా మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.నాయకత్వం అంటే కేవలం పదవి కాదు,అది ఒక బాధ్యత అని,ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలుపుతూ, మీ అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములవ్వడం మా అదృష్టం అన్నారు.రాబోయే కాలంలో మీరు మరిన్ని విజయాలు సాధించాలని, రాజకీయాల్లో మీ నిబద్ధత మరియు దార్శనికత అమోఘం అన్నారు.భగవంతుడు మీకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాని, ఇలాంటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జనార్దన్,సింగిల్ విండో మాజీ చైర్మన్ వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మల్లికార్జున, చిప్పగిరి మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, కుందనగుర్తి నాగప్ప, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## శ్మాశానాలు చూపకపోతే ఆందోళనలు
# ఉధృతం చేస్తాం-సాకే హరి హెచ్చరిక

**దళితులకు అంత్యక్రియల స్థలం లేకపోవడం దురదృష్టకరం**

**- ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ**

**గుంతకల్లు మార్చి 06 సంక్షేమ సాక్షి :** హైటెక్ యుగంలో జీవిస్తున్నామని చెప్పుకుంటున్నా దళితులకు శ్మాశాన స్థలాలు ఏర్పాటు చేయలేకపోవడం దురదృష్టకరమని ఎస్సీ ఎస్టీ సంఘాల



జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం గుంతకల్లు పట్టణంలోకి శ్మాశాన సాధన జీపు యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన సాకే హరి, సమాజం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకునే పాలకులు దళితులు, గిరిజనులు మరణించినప్పుడు పూడ్చడానికి కనీసం ఆరడుగుల స్థలం చూపలేకపోవడం విచారకరమని అన్నారు.అనేక గ్రామాల్లో మరణించిన వారి శవాలను ఇళ్ల ముందు ఉంచుకొని ఎక్కడ అంత్యక్రియలు చేయాలో తెలియక కుటుంబ సభ్యులు బాధపడిన ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని తెలిపారు. శ్మాశాన స్థలాలు చూపాలని అధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద సంవత్సరాలుగా తిరిగినా ఫలితం లేకపోవడంతో చివరకు శవాలతోనే రహదారులపై, కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది కులవివక్ష, అంటరానితనం ఇంకా కొనసాగుతున్నదానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రతి గ్రామంలో శ్మాశాన వాటికలకు స్పష్టమైన హద్దులు నిర్ణయించి నమోదు చేయాలని, ప్రహరీ గోడలు నిర్మించి కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే శ్మాశాన స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.శ్మాశాన వాటికల సమస్యను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సాకే హరి హెచ్చరించారు.ఈ జీపు యాత్రకు మద్దతుగా జిలాన్, రామ్ దాసు, నెట్టికంటప్ప, నాగన్న, గోపాల్, ప్రదీప్, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో హైందవ చైతన్యమే లక్ష్యం

**వేలంపేటలో 650 మందికి పట్టుచీరల పంపిణీ...బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు వెల్లడి**

**తూర్పుగోదావరి/ సీతానగరంమార్చి 06సంక్షేమ సాక్షి:** మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యాన్ని పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం సీతానగరం మండలం వేలంపేటలో ధన దుర్గ అమ్మవారి జాతరను పురస్కరించుకుని 'కంబాల కానుక – వనితలకు వేడుక' పేరుతో భారీ అన్నదాన కార్యక్రమం మరియు పట్టుచీరల పంపిణీ చేపట్టారు.అమ్మవారికి వెండి కిరీటం సమర్పణ తొలుత గ్రామంలోని మావుళ్ళమ్మ ఆలయాన్ని సందర్శించిన కంబాల శ్రీనివాసరావుకు ఆలయ కమిటీ, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఇటీవల ఆయన రూ. 10 లక్షల వ్యయంతో తయారు చేయించిన మూడున్నర కిలోల వెండి కిరీటాన్ని అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలంపేటలోని ధన దుర్గ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. 650 మంది మహిళలకు కానుకలు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 650 మంది మహిళలకు






ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళా శక్తిని గౌరవిస్తూ, వారిలో ధర్మ ప్రచారాన్ని పెంచేందుకు 'బంగారు వరలక్ష్మి కానుక' కింద బంగారు రూపులను కూడా అందజేస్తున్నామని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు పేదల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాపాక వెంకటలక్ష్మి, ఆళ్ల శివ నాగరాజు, సర్పంచ్ కొండ్రా ముత్యాలు, మాజీ జడ్పీటీసీ వలల రాజా, నాయకులు పెందుర్తి అచ్యుత రామారావు, పాండు వీరన్న, గోపిశెట్టి అచ్చారావు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక
శనివారం 07 మార్చి, 2026

# కోటి కొండ లక్ష్మీదేవి నూతన గృహప్రవేశం

**రైల్వే కోడూరు మార్చి 06 సంక్షేమ సాక్షి:** స్థానిక కొత్త మంగంపేట పరిధిలోని ఆర్.నెంబర్ 1, వీధి సంఖ్య 4లో కోటి కొండ లక్ష్మీదేవి దంపతులు నూతనంగా



నిర్మించుకున్న గృహ ప్రవేశ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, డి.ఆర్.యు.సి సభ్యులు భరత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, గృహస్తులకు అభినందనలు తెలియజేస్తూ నూతన గృహంలో అడుగుపెట్టిన ఆ కుటుంబానికి శుభం కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ చిత్రపటాన్ని వారికి జ్ఞాపికగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గల్లా శీను,కృష్ణ, మనీ మంగంపేట ప్రాంతానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని దంపతులనుఆశీర్వదించారు.

# విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**కెవిబి పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఏపీ అసెంబ్లీ సందర్శన**

**డిప్యూటీ స్పీకర్ తో కలిసి అసెంబ్లీపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే**

**పిచ్చాటూరు మార్చి 06 సంక్షేమ సాక్షి :** విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయ బృందం వారిని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు.



శుక్రవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కేవీబి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు అమరావతి లోని ఏపీ అసెంబ్లీ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడే సమావేశాల్లో పాల్గొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తో మాట్లాడి విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తో కలిసి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, అసెంబ్లీ నిర్వహణ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల పాత్ర, చీఫ్ విప్ పనితీరు వంటి అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి రాజకీయ నాయకులు కావాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదిమూలం విద్యార్థులకు అవసరమైన భోజనం, వసతులు ఏర్పాటులను దగ్గరుండి చూసుకున్నారు.తామకు శాసనసభ కార్యకలాపాల పట్ల పూర్తి అవగాహన కల్పించిన ప్రభుత్వానికి, ప్రత్యేకంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు మార్చి 06సంక్షేమ సాక్షి :** జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంతో పాటు మైనింగ్‌కు సంబంధించిన అనుమతులను నిబంధనల ప్రకారం



మంజూరు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సహజ వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ అక్రమంగా మైనింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి అడ్డుకోవాలని, ఇందుకు రెవెన్యూ, మైనింగ్, అటవీ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మైనింగ్ అనుమతుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి తేజస్వీ, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఉసేన్ సాహెబ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంచినీటి ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ మార్చి0 6 సంక్షేమ సాక్షి:** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కొత్తూరు గ్రామంలో గ్రామ ప్రముఖులైన ఉప్పలపాటి సుబ్బారావు సంస్మరణార్థం ఆయన





కుమారులైన ఉప్పలపాటి విజయ్‌కుమార్, భాను కిరణ్, ఉప్పలపాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఉప్పలపాటి సుబ్బారావు చిత్రపటానికి ఎంపీ కేశినేని చిన్ని పూలమాలేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీతో దివంగత సుబ్బారావుకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన క్రమంలో బీఆర్ఎస్ నాయకులుగా నిరంతరం ప్రజల్లో ఉంటూ నిస్వార్థ ప్రజా సేవకులుగా సుబ్బారావు ప్రజల మనసుల్లో సుస్థిర స్థానంను.సంపాదించారన్నారు.అటువంటి ఉప్పలపాటి సుబ్బారావు సంస్మరణార్థం ఆయన కుమారులు ప్రజల దాహార్తి తీర్చేలా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమంటూ ఉప్పలపాటి బ్రదర్స్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో. ఉప్పలపాటి బ్రదర్స్ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కృష్ణయ్య ప్రముఖ వ్యాపారవేత్త నన్నపనేని శ్రీనివాసు, విస్సన్న పేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు నెక్కలపు శ్రీను (డాబా శ్రీను), ఎన్.ఆర్.ఐ నాయకులు వల్లభనేని గిరి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, గంపల గూడెం మండలం పార్టీ అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎమ్.ఆర్.కె) తిరువూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు , తెలుగుయువత రాష్ట్ర నాయకులు కవులూరి రాజా , జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ, తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుక్కడపు నాగేశ్వరరావు. , మండల తెలుగు యువత నాయకులు ముత్తం శెట్టి వంశీ, టిడిపి సీనియర్ నాయకులు ఎన్.టి వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు తుమ్మలపల్లి అనిల్, తుమ్మలపల్లి సునీల్ ,, మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి కావూరి బాబు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణాసంచా సామాగ్రి తయారీ కేంద్రాలను...

# పరిశీలించిన ఎస్పీ రాహుల్ మీనా

**నిబంధనలు పాటించకపోతే తయారీ కేంద్రాలను సీజ్ చేస్తాం...ఇకపై పోలీస్ రెవిన్యూ ఫైర్ శాఖల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది**

**కోనసీమ/కొత్తపేట మార్చి 06 సంక్షేమ సాక్షి:** కొత్తపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న బాణాసంచా సామాగ్రి తయారీ కేంద్రాలను శుక్రవారం ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించారు. ఇటీవల కాలంలో వేట్లపాలెం గతంలో కొమరిపాలెం మందు గుండు బాణాసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు సంభవించి పలువురు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. దీనిలో భాగంగా కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ కొత్తపేట ఎస్సై జి సురేంద్ర లతో కలిసి కొత్తపేటలో మందు గుండు బాణాసంచా తయారీ కేంద్రాలను పరిశీలించారు. తయారీ కేంద్రం నుండి స్టోరేజ్ పాయింటు స్టాక్ పాయింట్లు ఎంత దూరంలో ఉన్నాయి, బాణాసంచా తయారు చేసే సమయంలో కూలీలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు, తయారీ కేంద్రంలో ప్రాథమిక వైద్య పరికరాలు తదితర వివరాలను ఎస్పీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇకపై పోలీసు రెవెన్యూ ఫైర్ సంబంధిత శాఖల





అధికారులతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్ని నిబంధనలు పాటిస్తున్నారా లేదా ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే లైసెన్స్ రద్దుచేసి తయారీ కేంద్రాలు సీజ్ చేసి యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు.

## సురుటుపల్లిలో శ్రీ శనీశ్వర స్వామికి

# పరిహార పూజలు

**పరిహార పూజల్లో పాల్గొన్న కూరపాటి శంకర్ రెడ్డి దంపతులు**

**నాగలాపురం మార్చి0 6 సంక్షేమ సాక్షి:** మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ శనీశ్వర స్వామి వారికి శుక్రవారం





ఉదయం 5:00 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ తో ప్రారంభించి 8:00 గం.ల నుండి చందానకాపు అలంకార సోభితుడైన శ్రీ శనీశ్వర స్వామి వారికి పరిహార సంకల్ప పూజలు చేశారు. అనంతరం 7:00గం.లకు నవగ్రహ కలశ పూజలు, 27 నక్షత్రముల హోమం, 12 రాసుల హోమం, ఆయుష్షు హోమం, నవగ్రహ అభిషేకం, పూర్ణాహుతి, కలశాభిషేకం, మహాదీపారాధన కార్యక్రమములు వైభవముగా నిర్వహించారు. శ్రీ శనీశ్వర స్వామి పరిహార పూజలలో సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి కుటుంబ సమేతముగా పాల్గొన్నారు. వీరికి ఆలయ పాలకమండలి చైర్మన్ డి.పద్మనాభ రాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి పి.లత ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పరిహార సంకల్ప పూజలు, స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసారు. శ్రీ శనీశ్వర స్వామి పరిహార పూజలకు ప్రజలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, కార్యనిర్వాహణాధికారిణి లత ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీ శనీశ్వర స్వామి పరిహార పూజలకు శ్రీ శనీశ్వర స్వామి, యమధర్మరాజు, ప్రజాపతి వారి చందనకాపు అలంకారం,శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమములో ఆలయ పాలక మండలి సభ్యులు హంస రుద్రయ్య, శ్రీనివాసులు, జయంతి మునికుమార్, కవిత చంద్రశేఖర్, నెల్సన్ మండేలా, నాగభూషణమ్మ మస్తాన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ 104 ఆరోగ్య రథం

**ఉరవకొండ మార్చి 06 సంక్షేమ సాక్షి:** మండల పరిధిలో ని బుధగవి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ఆరోగ్య రథం రావడం జరిగింది.ఈ ఆరోగ్య రథం వల్ల



ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని దానికి సంబంధించిన మందులు వాడడం జరుగుతుంది.అంతేకాకుండా ఆరోగ్య రథం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సేవా రథం వల్ల గర్భవతులు ముసలి వాళ్లు ఎంతోమంది వాళ్ళ ఆరోగ్య సమస్యలైన బిపి షుగర్ బ్లడ్ టెస్ట్ లు చేసి వాళ్ళ ఆరోగ్య సమస్యలను తెలుసుకునే విధంగా సేవా ట్రస్ట్ 104ఆరోగ్య రథంఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ ఎల్ పి.ప్రియాంక, ఏఎన్ఎం మంజుల,ఆశా వర్కర్ లాల్బి మల్లమ్మ మరియు కె.లక్ష్మి వీళ్లంతా సేవాదృక్పథంతో పనిచేయడం జరిగింది.

# నూజివీడులో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఏలూరు బ్యూరో మార్చి 06 సంక్షేమ సాక్షి:** నూజివీడు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్తగా ప్రభు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ ఆర్థోపెడిక్




వైద్య నిపుణుడు డా.పి. సునీల్ సందీప్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ సమస్యలు, జాయింట్ నొప్పులు, వెన్ను నొప్పులు వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. శిబిరంలో రక్తపరీక్షలు, ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రోగులకు అవసరమైన చికిత్సపై అవగాహన కల్పించారు.వైద్యులు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని సమస్యలు ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేక మంది రోగులు లాభపడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అరుంధతివాడలో మాతమ్మ ఆలయ

# పునఃనిర్మాణానికి భూమిపూజ

**రైల్వే కోడూరు మార్చి 06 సంక్షేమ సాక్షి:** ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ





శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విపిఆర్ కండ్రిగ గ్రామపంచాయతీ పరిధిలోని తాడివాండ్లపల్లి అరుంధతివాడలో వెలసిన మాతమ్మ తల్లి ఆలయ పునఃనిర్మాణ పనులకు ఆయన శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. భక్తిభావంతో నిర్మించే ఈ ఆలయం గ్రామస్తులందరికీ కొంగుబంగారమై విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, సూరి, శివకుమార్ రాజు, ఎంపీటీసీలు గని (రాజా), నారాయణమ్మతో పాటు పార్టీ ప్రముఖులు డివి రమణ, సిద్దయ్య, ఇరువురి మహేష్, ఇరువురి వెంకటయ్య మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భజనలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మాతమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

## రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ నందు...

# మహిళా దినోత్సవ వేడుకలు

**కావలి మార్చి 06 సంక్షేమ సాక్షి :** గివ్ టు గైన్ అనే ఈ సంవత్సరం మహిళదినోత్సవం థీమ్ లాగా మహిళలందరూ ఒకరికొకరు సహకారమందించుకుంటూ పురోగమించాలని డాక్టర్ ఝాన్సీ పేర్కొన్నారు. స్థానిక రెడ్ క్రాస్ భవనంలోని తలసేమియా డే కేర్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో డాక్టర్ శ్రీధర్ సతీమణి డాక్టర్ ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి అభివృద్ధికి ఎంతో అవసరం అని ప్రతి బాలిక బాగా చదవుకుని అబివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు బెజవాడ రవి కుమార్ మాట్లాడుతూ, ఎనిమిది మందితో ప్రారంభమైన తలసేమియా సెంటర్, దాతల సహకారంతో దిన దినాభివృద్ధి చెందుతూ ఈ రోజు 34 మందికి సేవలందిస్తూ ఉండడం చాలా అభినందింప దగ్గ విషయమనీఇందులో సేవ చేస్తున్న ఉద్యోగులను, దాతలను అభినందించారు.డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, తలసేమియా వ్యాధి లక్షణాల గురించి, మన తలసేమియా డే కేర్ సెంటర్ లో అందిస్తున్న సేవల గురించి వివరిస్తూ మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీన్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు వేమూరి





గాయత్రి తమ సభ్యులతో కలిసి సెంటర్ ను సందర్శించి, తలసేమియా బాధిత చిన్నారులకు పండ్లు, స్నాక్స్ పంపిణీ చేయడంతో పాటు ఐదు వేల రూపాయలను విరాళమందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ పామూరు ఝాన్సీ, వంశీ మెస్ అధినేత శిరీషా రెడ్డి, రెడ్ క్రాస్ సీనియర్ సభ్యురాలు యం జమున,తలసేమియా డే కేర్ సెంటర్ మహిళా ఉద్యోగులు, మరియుశ్రీ తలసేమియా బాధిత చిన్నారుల తల్లులను సన్మానించారు. అనంతరం జరిపిన కేక్ కటింగ్





కార్యక్రమంలో మహిళలందరు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు శ్రీ డాకారపు రవి ప్రకాష్ , కె హరి నారపరెడ్డి, ఇలింద్ర శ్రీవాణి,ఓరుగంటి వెంకటేశ్వర్లు,బెజవాడ ప్రసన్నకుమార్,నల్లిపోగు ప్రణీత్, సోమశిల స్వర్ణలత ,బోరెడ్డి రజనీ ,రెడ్ క్రాస్ సిబ్బంది, దాతలు,వాలంటీర్లు, జీవిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తింపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 నుంచి దివ్యాంగులకు

# ఉచిత వ్యాపార శిక్షణా కార్యక్రమం

**అనంతపురం మార్చి 06 సంక్షేమ సాక్షి:** దివ్యాంగులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో అవగాహన ఒప్పందం



చేసుకున్నట్లు గుర్తింపు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొప్పుల వసుంధర పేర్కొన్నారు. శుక్రవారం జేఎన్టీయూ లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం తో దివ్యాంగుల అభివృద్ధి కోసం తమ కార్యక్రమాలు అనంతపురంలో కొనసాగించడానికి అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఈనెల 10 నుంచి 14 వరకు స్థానిక ఆర్డిటి స్కూల్, బుక్కరాయ సముద్రంలోని కార్యాలయంలో ఉచిత వ్యాపార శిక్షణ కార్యక్రమం ఇగ్నైట్ నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమం కోసం 18 నుంచి 45 ఏళ్ల వయసు గల దివ్యాంగులు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఐదు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో 50 మంది దివ్యాంగులకు అవకాశం ఇస్తున్నామని ఇప్పటికే 25 మంది ఎంపిక చేశామని గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు ఈ విషయాన్ని చేరవేయడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అటల్ ఇంకుబేషన్ సెంటర్ ఎస్కేయూ, సేర్ప్ డిఆర్డిఏ అనంతపురం దివ్యాంగుల సంక్షేమ శాఖ, కెనరా బ్యాంకు, ఆర్డిటి, ఏకత్వ ఫౌండేషన్ సహకార అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ అనంతరం దివ్యాంగులకు బ్యాంకు రుణాలో వారు కంపెనీలకు ఆఫీసు స్పేస్ వారికి కావలసిన మెంటరింగ్ టెక్నాలజీ సపోర్టు డిపిఆర్ సపోర్టు మొదలైన దాదాపు పది లక్షల విలువైన సర్వీసులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

### కూటమి పాలనలో...

# మహిళలకు రక్షణ కరువు

కాకాణి పూజిత ధ్వజం

**నెల్లూరుమార్చి 06 సంక్షేమ సాక్షి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భద్రత కరువైందని, వరుస అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం







నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నెల్లూరు జిల్లా, తోటపల్లిగూడూరు మండలం, వరిగొండ గ్రామంలో అఘాయిత్యానికి గురై, నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను పరామర్శించేందుకు పూజిత, ఇతర మహిళా నేతలతో కలిసి వెళ్లారు. అయితే, వారు వచ్చే లోపే ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు కలిసి బాలికను హడావిడిగా వేరే చోటుకు తరలించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ప్రభుత్వ వైఫల్యంపై ఆమె విమర్శించారు. అనంతరం

**మీడియాతో మాట్లాడిన పూజిత...** కుట్రపూరిత వైఖరి కూటమి ప్రభుత్వం మానుకోవాలి అన్నారు.. ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయో అన్న భయంతోనే బాధితురాలిని తరలించి నాటకాలాడుతున్నారని ఆరోపించారు. గైనకాలజీ విభాగం హెడ్ కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా బుకాయించడం దారుణమన్నారు.

**గంజాయి, మద్యం విచ్చలవిడితనం:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో గంజాయి రహిత రాష్ట్రం చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి, డ్రగ్స్ కల్చర్ పెరిగిపోయిందని, బెల్ట్ షాపుల ద్వారా మద్యం విచ్చలవిడిగా అమ్ముతూ మహిళల వేధింపులకు కారణమవుతున్నారని విమర్శించారు.

**పోలీసుల తీరు:** శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కోవూరు నియోజకవర్గ ఘటనపై స్పందించినందుకు తన తండ్రిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.

**పాలనల మధ్య వ్యత్యాసం:** జగనన్న పాలనలో దిశా యాప్ ద్వారా మహిళలకు కొండంత అండ ఉండేది. కానీ నేడు చంద్రన్న పాలనలో మహిళల పట్ల ఉదాసీన వైఖరి కనిపిస్తోంది" అని పూజిత పేర్కొన్నారు. మహిళా దినోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో దళిత మైనర్ బాలికలపై దాడులు జరగడం అమానుషమని ఆమె అన్నారు.

**డిమాండ్లు...** బాధిత బాలికకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆమె డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జోనల్ మహిళా ప్రెసిడెంట్ మోయిళ్ళ గౌరీ, జిల్లా అధ్యక్షురాలు సునంద, నెల్లూరు రూరల్ అధ్యక్షురాలు రమాదేవి, ముత్తుకూరు ఎంపీపీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పెద్దసంఖ్యలో పాల్గొన్న అభిమానులు

**వేంపల్లె మార్చి06సంక్షేమ సాక్షి :** మాజీ ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శు



క్రవారం ఆయన నివాస గృహంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో సతీష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ తమ అభిమాన నేత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పబ్లిసిటీ పిచ్చితో ప్రసన్నుడి ఆలయానికి చెడ్డ పేరు..!

### ఆలయ ఈవో పై ఎండోమెంట్ చర్యలు తీసుకోదా..?

### కోనేరుకు ప్రాయశ్చిత్తం చేసేనా...ఫోటోలు ఫోజులిస్తూ పెత్తనం చేసిన ఆ ముగ్గురు ఎక్కడ..?

**బోగోలు మార్చి 06సంక్షేమ సాక్షి :** మండలం లోని కొండబిట్రగుంట గ్రామం బిలకుటక్షేత్రంలో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు నిర్వహిం చడం ఆనవాయితీ ఆనవాయితులు మరుస్తూ పబ్లిసిటీ పిచ్చితో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో తెప్పోత్సవ కార్యక్రమానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇందులో భాగంగా బుధ వారం తెప్పోత్సవం చేపట్టిన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. అంచనా వేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమైనది పలువురు భక్తులు మాట రథం కూలినప్పుడు, మొన్న తెప్ప కూలినప్పుడు ఉన్న వారు ఫోటోలకు ఫోజులిస్తూ పెత్తనం అంత తమదేనని షో చేస్తున్న ఆ ముగ్గురు పైనే భక్తులు ఎటకారాలు వేస్తున్నారట అసలే నూతనంగా కోనేరు ఎంతో ఖర్చు పెట్టి నిర్మించారు. అయితే ఈ కోనేరు స్వభావం ఏంటి సామర్థ్యత ఎంత అనేది పాలకులు గ్రహించలేకపోయారు. తెప్పోత్సవం జరిగే ముందు ఆలయ, ఈవో, చైర్మన్ పిడబ్ల్యూ ఇంజనీర్ ఆధ్వర్యంలో పరిమితి అంచనా వేయాల్సి ఉండగాఅ ఊసే కనపడలేదట.. ఈ ఏడాది శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్నుడు తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ముస్తాబై





కుటుంబ సమేతంగా ఆ కోనేరులో కొలువై భక్తులకు దర్శనమిచ్చేందుకు బయలుదేరి వచ్చే స్వామి అమ్మవార్లకు ఎంతో ప్లానింగ్ తో తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించాలి.. కానీ ఇక్కడ కేవలం అహంభావంతో పబ్లిసిటీ పిచ్చితో వ్యవహరించినందుకు ఆ ఆ ప్రసన్నుడి ఆగ్రహానికి గురయ్యారట..గత వైసిపి ప్రభుత్వంలో ఆలయ ఈవో, చైర్మన్ పనిచేసిన అనుభవం ఉంది. గతంలో రథం తప్పిదంలో ఆలయ ఈవో పై అప్పటి పాలకులు చర్యలు తీసుకోలేదు. అక్కడ ఆయనే ఇక్కడ ఆయనే.. అనే రీతిలో ఆలయా ఈవో కొనసాగారు. నేటి కూటమి ప్రభుత్వంలో కూడా ఆ ఇద్దరే కొనసాగడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇంత జరుగుతున్న ఆ ఈవో, చైర్మన్ లపై ఎండోమెంట్స్ శాఖ చర్యలు తీసుకోదా అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈవో డౌన్ డౌన్.. చైర్మన్ డౌన్ డౌన్.. అన్నప్పుడు కూడా పట్టి పట్టనట్టుగా వివరించారంట పాలకులు తెప్పోత్సవ కార్యక్రమంలో తెప్ప మునగడం అంటే ఎంతమందికి అపకీర్తి తెచ్చిపెట్టిందో, ఎంత అరిష్టం జరుగుతుందో అంటూ భక్తులు దాతలు మాట్లాడుకోవడం విశేషం. ఇకనైనా ఆ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పని చేయాలంటూ పలువురు భక్తులు, హైందవ వాదులు సూచనలు సలహాలు ఇస్తున్నారట. శనివారం జరగబోయే తెప్పోత్సవ కార్యక్రమం పై ఏమి జరుగుతుందో అని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారట..

### ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్

# సంకల్ప దీక్ష చేపట్టాలి

### గోవుభూమాతలనుసంరక్షించుకుందాంస్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉందాం:కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు

**కర్నూలు మార్చి 06సంక్షేమ సాక్షి :** గోవు భూమాతల పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ ఆయుష్మాన్ భారత్ సంకల్ప దీక్ష చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కర్నూలు పార్లమెంటు




సభ్యులు బస్తిపాటి నాగరాజు పిలుపు నిచ్చారు. గోమాతను పాలక ప్రభుత్వాలు జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, రక్షణలో భాగంగా కఠిన చట్టాలు అమలు కోరుతూ సఫరే గోవింద రాజు చేపట్టిన సంకల్ప దీక్షకు తన వంతు ఎంపీ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ జయబాబు కానాల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మనిషి 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవించేవారని, చేజేతుల వింత పోకడలకు వెళ్లి ఆయువును అర్ధాంతరంగా ముగింపు పలుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశాన్ని ఆయుష్మాన్ ద్వారా చక్కటి ఆరోగ్య స్థితికి తీసుకెళ్లాలి అన్న సంకల్పంతోనే నూతన చట్టాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా అంతరించిపోతున్న ప్రాణి అయిన గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గోమాతను సందర్శిస్తే సకల దేవత మూర్తుల ఆశీస్సులు పొందినట్లే అన్నారు. అనాదిగా రైతులు సాగు చేసే పంట పొలాల్లో సేంద్రీయ ఎరు వులుగా గో ఆధారిత ఉత్పత్తులు అయినటువంటి గోమూత్రం, పెండలను వినియోగించి పంటలు పండించేవారు అని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా వాటికి స్వస్తి పలికి రసాయన ఎరువులు విరివిగా వినియోగించడం ద్వారా మనం తీసుకునే ఆహారం మొత్తం కల్తీమయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నడు లేని విధంగా మనిషి జీవితం ప్లాస్టిక్ వినియోగంతో బంధాన్ని పెనవేసుకున్నట్లు చెప్పారు. టీ తాగడం మొదలు ప్రతి వస్తువు ప్లాస్టిక్ తోనే తయారు కావడం పెరిగింది.. మనిషి వాడి పడేసిన ప్లాస్టిక్ ను జంతువులు పక్షులు భుజించడం ద్వారా వాటి మనుగడను ప్రమాదస్థితికి తీసుకెళ్లిన ఘనత మనిషికే దక్కిందన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ సంకల్ప దీక్ష స్వచ్ఛందంగా చేపట్టి ప్లాస్టిక్ వినియోగానికి దూరం గా ఉంటూనే గోవు, భూ మాత సంరక్షణ పాటుపడాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## మే 3.4.5 హుకుంపేట మోదకొండమ్మ జాతర

**హుకుంపేట మార్చి 06సంక్షేమ సాక్షి :** మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మ జాతర మహోత్సవాన్ని మే నెల 3.4.5. తేదీల్లో నిర్వహించడానికి గ్రామ పెద్దలు



నిర్ణయించారు. ప్రతి సంవత్సరం లాగా ఇది ఏడాది కూడా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. కావున గ్రామ పెద్దలు ఉద్యోగస్తులు వ్యాపారులు యూత్ కుర్రోలు అందరూ హుకుంపేట జాతర మహోత్సవానికి సహకరించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు పిలుపునిచ్చారు. విద్యుత్ అలంకరణతో పలు సాంస్కృతి కార్యక్రమాలతో ఈ ఏడాది జాతరను అంగరంగ వైభవంగా జరపాలని గ్రామస్తులు నిర్ణయించారు.

### బోయకొండ గంగమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం

## ప్రశాంతంగా సాగిన లైసెన్స్ హక్కుల వేలం

**చౌడేపల్లి మార్చి06 సంక్షేమ సాక్షి :** చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో వివిధ లైసెన్స్ హక్కుల కేటాయింపునకు దేవస్థానం ఆధ్వర్యంలో




నిర్వహించిన బహిరంగ వేలం రెండో రోజు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగింది. గురువారం దేవస్థానం కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ వేలానికి భక్తులు, వ్యాపారులు, డిపాజిట్ దారులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీగా పాల్గొన్నారు. ఈ వేలం ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.24,21,000 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ, ఉప కమిషనర్ జె. ఏకాంబరం తెలిపారు. ప్రతి లైసెన్స్ హక్కుకు పోటీగా బిడ్లు పడటంతో వేలం ఉత్సాహభరితంగా సాగిందన్నారు. దేవస్థానం పరిసర ప్రాంతాలలో అమ్మవారికి భక్తులు సమర్పించే కొబ్బరికాయల పైచిప్పలను సేకరించుకునే హక్కును కె. మల్లికార్జున రూ.7,70,000లకు దక్కించుకున్నారు. దేవస్థానం పరిసర ప్రాంతంలో స్టీల్, రాగి, ఇత్తడి ప్లేట్లు, జోతులు, హారతి పళ్లెం వంటి పూజా సామగ్రి విక్రయించే హక్కును సోము రూ.90,000లకు పొందారు. అలాగే కొండ కింద కోళ్ల విక్రయ హక్కును ఆర్. పవన్ రూ.7,00,000లకు సొంతం చేసుకున్నారు. భక్తులకు అవసరమైన పేపర్ కవర్లు, బ్యాగులు విక్రయించే హక్కును సి. గజేంద్ర రూ.6,70,000లకు కైవసం చేసుకున్నారు. దేవస్థానంలో ఫోటోలు తీసుకునే హక్కుకు జరిగిన వేలంలో కిరణ్ రూ.1,91,000కు హెచ్చుపాటుగా బిడ్ వేయడంతో ఆ హక్కును పొందారు. ఇంకా కొన్ని లైసెన్స్ హక్కులకు ఎవరూ హాజరుకాకపోవడంతో ఆ హక్కుల వేలాన్ని తరువాతి తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఉప కమిషనర్ జె. ఏకాంబరం, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు గంగిరెడ్డి, సుధాకర్, చౌడేపల్లి సబ్ఇన్స్పెక్టర్ చిన్నరెడ్డెప్ప, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది, డిపాజిట్ దారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా అర్జీలపై అధికారులను...

# ప్రశ్నించిన జాయింట్ కలెక్టర్

**యాడికి మార్చి0 7 సంక్షేమ సాక్షి:** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ సచిన్ రెహర శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.



మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ అర్జీలు, మోటేషన్ దరఖాస్తులు, ఆఫ్లైన్ దరఖాస్తులు తదితర అంశాలపై తీసుకున్న చర్యల నివేదికలను ఆయన పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం యాడికి మండలం లోని కమలపాడు, కుందనకోట గ్రామాల్లో గల పంపాడు స్టోరేజ్ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో--తాసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిటి రాజ్ కుమార్ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

# సైనిక స్కూల్ ప్రవేశ ఫలితాలలో విజయానికేతన్ విజయకేతనం

### జాతీయస్థాయిలో గణితంలో మొదటి ర్యాంక్ మార్కులు...మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విజయం

**పాణ్యం మార్చి0 6 సంక్షేమ సాక్షి :** దేశవ్యాప్తంగా నిర్వహించిన సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష 2026 ఫలితాలలో విజయానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో గణితంలో 150 మార్కులకు 150 మార్కులు సాధించి మొదటి ర్యాంకు కైవసం చేసుకున్న తేజస్విని అనే విద్యార్థిని నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక స్కూల్ పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్యతోపాటు ఆర్మీ ఓరియంటెడ్ ట్రైనింగ్ విద్యార్థులకు ఇచ్చి వారిలో మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, అభివృద్ధి చేస్తూ రక్షణ రంగానికి భవిష్యత్తు నాయకులను తయారు చేయడంలో సైనిక స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. 300 మార్పులకు గాను 250



మార్కులు పేగా సాధించిన సూర్య వంశీధర్ (271), తేజస్విని (266), ధార్మిక రెడ్డి (250) లను అభినందిస్తూ జాతీయస్థాయిలో ఇంత చక్కటి విజయాలకు కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గ్రామీణ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసి జవహర్ నవోదయ సైనిక స్కూలు రాష్ట్రీయ మిలిటరీ స్కూలు లాంటి జాతీయస్థాయి ప్రతిభ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించడం తమ సంస్థకు గర్వకారణమని విజయకుమార్ రెడ్డి అన్నారు. అలాగే సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విద్యార్థులు విజయ దుందుభి మోగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సునీల్ మరియు కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దినపత్రిక
శనివారం 07 మార్చి, 2026

స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా

# మహిళలు ఐక్యంగా పోరాడాలి

**ఏ.పీ .ఆర్. సి .ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

**జగ్గంపేట మార్చి 07సంక్షేమ సాక్షి:** స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాలు హింసలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి ఆధ్వర్యంలో





అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట ట్రావెల్స్ బంగ్లా నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి, షాదిఖాన వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకు పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి అధ్యక్షత వహించగా,ముఖ్య వక్తలుగా పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొని, మాట్లాడుతూ ఆనాడు అమెరికా, యూరప్ దేశాలలో మహిళలు 14 నుండి 18 గంటల వెట్టి చాకిరి, అణిచివేత, వివక్షతకు వ్యతిరేకంగా, పని ప్రదేశంలో భద్రత, మెరుగైన జీతం కోసం ప్రాణ చాగాలతో విరోచిత పోరాటం చేసి, ఎనిమిది గంటల పని దినంతో పాటు అనేక హక్కులను సాధించిపెట్టారని, ఆనాటి నుండి మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు పాలకవర్గ పార్టీలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. పోరాటాల పలితంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్న క్రమంలో కేంద్రంలో నరేంద్ర మోడీ మనువాద భావ జాలాన్ని తెచ్చి, మహిళలను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలకు దూరం చేసి వంటింటికే పరిమితం చేసే విధంగా కుట్రలో జరుగుతున్నాయని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారన్నారు. మోడీ నిర్ణయాలకు అనుకూలంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 10 గంటల పని దినం పెంపు, మహిళలకు నైట్ షిఫ్ట్ లు వంటి శ్రామిక మహిళా వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చి ఆ చట్టం నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. మహిళలు తమ హక్కులు పరిరక్షణపై ఐక్యంగా మనువాద శక్తులకు వ్యతిరేకంగా, వేల పై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత మాట్లాడుతూ మద్యం నియంత్రిస్తామని హామీ ఇచ్చి ,అధికారంలోకి వస్తున్న పాలక పార్టీలు ఆ మద్యాన్నే ప్రభుత్వానికి ప్రధాన వనరుగా మార్చేసారన్నారు. డ్రగ్స్, గంజాయ్ వంటి మాదకద్రవ్యాలు నియంత్రించడంలో పాలకవర్గాలు విఫలమవుతున్నారన్నారు. రోజు రోజుకు యువత మాదకద్రవ్యాలకి బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. పసిపిల్లలు మొదలుకొని వృద్ధులు ,వికలాంగుల పై సైతం పెరిగిన హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనంకై, పితృ స్వామిక భావజాలానికి వ్యతిరేకంగా, స్త్రీ పురుష సమానత్వానికై మహిళలు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం స్పూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఏపీఆర్సిఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు , ఏఐఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు పైడిమల్ల యమునా, లక్ష్మి భాను, ఆశీర్వాదం,నాగమణి, లక్ష్మీ,తదితరులు పాల్గొని,మహిళల ఉద్దేశించి మాట్లాడారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మూడో బిడ్డను పోషణ - శిక్షా-సురక్ష ప్యాకేజీ కోసం

# కనమనడం హాస్యాస్పదం..!

**యువతకు ఉద్యోగాలివ్వండి ముందు**

**కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలి కొండ శారద డిమాండ్**

**కావలి మార్చి 06 సంక్షేమ సాక్షి:** జనాభా నిర్వహణ ముసాయిదా పాలసీని శాసనసభలో వివరిస్తూ ముఖ్యమంత్రి సుదూర చూపుతో 2047 నాటికి వృద్ధుల సంఖ్య రాష్ట్ర జనాభాలో



ఎక్కువవుతుందని ,దానికోసం ప్రతి దంపతులు ముగ్గురు పిల్లలను కంటే , మూడో బిడ్డకు " పోషణ - రక్షణ - సురక్ష " ప్యాకేజీ కింద డెలివరీ సమయంలో రు. /25,000/ , ఐదేళ్ళ పాటు నెలకు రూ. 1,000/,18 ఏళ్ళ వరకు ఉచితవిద్య అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు ఆమె తెలిపారు.. పేదలు , గిరిజనులే ఎక్కువమంది పిల్లలను కంటున్నారని ,వారికోసం పి 4 విధానంలో 'మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తామని,వెల్నెస్ లీవు, రు. 50,000/ ఆరోగ్యనిధి ఇస్తామంటారు. ఒకరు వద్దు ! ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు ! అనే నినాదాన్ని కొత్తగా లేవనెత్తారు అని చెప్పారు.. ఈ విషయం పై కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలి కొండ శారద మాట్లాడుతూ ఇప్పటికే మౌలిక సదుపాయాలు లేక ,'ఫ్రీ కాపిటబుల్ ఇన్కమ్ 'లేక నిరుద్యోగభారంతో యువత వీపులు వంగిపోయి ఉద్యోగం దొరకలేదని ఆత్మహత్యలు చేసుకుంటుంటే తల్లిదండ్రులకు భారంగా నిరాశలో మునిగి ఉన్నారన్నారు.జాబ్ క్యాలెండర్ తక్షణమే విడుదల చేసి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించకుండా ఇప్పుడు మరో కొత్త నినాదం ముగ్గురు పిల్లలను కని 2047 నాటికి యువ జనాభాను పెంచమనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు? ఆడవాళ్ళు పడే గర్భధారణ భారంపునర్జన్మనెత్తడం వంటి ప్రసవ వేదనలు ప్రభుత్వానికి పట్టవా అని నిలదీశారు..ఒక వైపు అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు జీతాలు 26 వేలకు పెంచి , పనిభారాన్ని తగ్గించమని అడిగితే వారి ఆందోళనలపై నిప్పులు చెరుగుతున్నారు అని తెలిపారు.. ఇవన్నీ ప్రభుత్వానికి పట్టవా అంటూ ప్రశ్నించారు...విద్యా వైద్యం పీ 4 ద్వారా ఎంతవరకు పూర్తిచేస్తారో తెలియకుండా ముందు చూపు లేకుండా చేసే ప్రకటనలు నిరర్థకం అని చెప్పారు.ఆశా వర్కర్లు , అంగన్ వాడీ టీచర్స్ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి!జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేసి యువతకు భవితపై భరోసా కల్పించాలి అని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి. శారద, జి. లావణ్య ,ఎస్కే. ఫాతిమా,కె. కవిత, ఎస్.కె . బుష్రా, ఎం.పార్వతీ శంకర్,మనోజ, షఫియా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట మార్చి 06 సంక్షేమ సాక్షి:** నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది కొండ్రు సందీప్ పై, గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాది కామిశెట్టి చెన్నకేశవులుపై జరిగిన



పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ వాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలును విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,గోనెల వెంకటేశ్వర్లు,గోపినాధ్,రత్నబాబు,మురళి, బడే జోగింద్ర కుమార్,బూడిద నరసింహ రావు, నరసింహరావు,ఆంజనేయులు, రావూరి ప్రసాద్, నాగరాజు,గోనుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, ప్రతాప రెడ్డి, గురువులు రాజు,వెంకటకృష్ణ,చిన్న గాంధీ,కృష్ణం రాజు,అంకమ రాజు,శేష కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**: ఎంపీ.కేశినేని శివనాథ్**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 06 సంక్షేమ సాక్షి:** జిల్లాలోని విస్సన్నపేట పుట్రేల గ్రామంలోని శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయఅభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలో శ్రీ మారెమ్మ అమ్మవారిని శుక్రవారం ఆయన దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనంకు వచ్చిన ఎంపీ శివనాథ్(చిన్ని)కు ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ తేర్ల శ్రీనివాసరావు ,ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలుకగా అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎంపీ శివనాథ్ సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సమస్యలను ఎంపీ దృష్టికి ట్రస్టు బోర్డు సభ్యులు తీసుకువచ్చారు. అనంతరం మీడియాతో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.ఎప్పటినుంచో శ్రీ మారెమ్మ అమ్మవారి దర్శనంకు రావాలని అనుకుంటున్నానని, ఇప్పటికి అమ్మవారి దర్శన భాగ్యం లభించిందన్నారు. ఆంధ్రా ప్రాంతం నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి సైతం అమ్మవారి దర్శనంకు భక్తులు వస్తుంటారని, భక్తుల అవసరాలుకు తగ్గట్టుగా ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు తన దృష్టికి ఆలయ డ్రైనేజీ సమస్య ఇతర పలు సమస్యలను తీసుకువచ్చారని, ఆయా సమస్యల పరిష్కారంకు అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటానని ఎంపీ శివనాథ్ అన్నారు.అమ్మవారి దర్శనంకు వచ్చిన తనకు ఎంతో అప్యాయత, అభిమానంతో



ఘన స్వాగతం పలికిన ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులకు, గ్రామ పెద్దలకు, ఆలయ అధికారులకు ఈ సందర్భంగా ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఆధారిటి చైర్మన్ శావల దేవాదత్, ఎన్టీఆర్ జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు , జిల్లా సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు , ఎన్టీఆర్ జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు నెక్కలపు శ్రీను (డాబా శ్రీను), విస్సన్న పేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఎన్.ఆర్.ఐ నాయకులు వల్లభనేని గిరి, మారెమ్మ ఆలయ టస్రు బోర్డు ఛైర్మన్ తేర్ల శ్రీనివాసరావు , ఎన్టీఆర్ జిల్లా టిడిపి కోశాధికారి నాదెళ్ల నాగమణి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, గంపల గూడెం మండలం పార్టీ అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎమ్.ఆర్.కె) విస్సన్నపేట పట్టణ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ,తెలుగుయువత రాష్ట్ర నాయకులు కవులూరి రాజా , జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ, తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుక్కడపు నాగేశ్వరరావు. సోసైటీ అద్యక్షుడు కంభంపాటి బద్రినాథ్, మండల తెలుగు యువత నాయకులు ముత్తం శెట్టి వంశీ,టిడిపి సీనియర్ నాయకులు ఎన్.టి వెంకటేశ్వరరావు, విస్సన్న పేట టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిన్నోడు, తెలుగు యువత నాయకులు రాయల కిట్టు, మాజీ ఎంపిపి ముత్తంశెట్టి వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు తుమ్మలపల్లి అనిల్, తుమ్మలపల్లి సునీల్, మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి కావూరి బాబు,జెడ్పీటీసీ మాజీ సభ్యులు మట్టా వేణుగోపాలరావు, టిడిపి దళిత నాయకులు బొద్దుకోళ్ల ప్రేమరాజ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో...

# నీతి ఆయోగ్ పర్యటన

**జగ్గయ్యపేట మార్చి 06 సంక్షేమ సాక్షి:** నీతి ఆయోగ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం,సంపూర్ణత అభియాన్ పరిశీలనకు నీతి ఆయోగ్ అధికారిణి



రాధిక మూలయా శుక్రవారం పెను గంచిప్రోలు మండలాన్ని సందర్శించారు. ముళ్లపాడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని, చెత్త సేకరణ కేంద్రాన్ని, పలు ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు.అలాగే ఆయా శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం క్రింద చేపడుతున్న కార్యక్రమాల అమలు స్థితి,లక్ష్యాల సాధన ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో, ఎమ్మార్వో, సర్పంచులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన

# జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

**లింగాల మార్చి 06సంక్షేమ సాక్షి :** నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను శుక్రవారం కడప జిల్లా షెల్కే నచికేత్ విశ్వనాథ్, పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో





విలేకరులతో మాట్లాడుతూ లింగాలలో నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అందుకే ప్రస్తుతం పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు వచ్చినట్లు వెల్లడించారు.ఇక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోంమంత్రి హాజరవుతారా అనే ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ హోంమంత్రి వస్తారా లేదా అనే విషయం ఇంకా ఖరారు కాలేదన్నారు. అయితే ఇది పోలీస్ శాఖకు సంబంధించిన కార్యక్రమం కావడంతో హోంమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి మురళి నాయక్, పులివెందుల అర్బన్ సిఐ సీతారామిరెడ్డి, ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, మరియు ఎస్సైలు సీఐలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే

# కఠిన చర్యలు

**: ఆర్కే వ్యాలీ సీఐ శంకర్ రెడ్డి**

**వేంపల్లి మార్చి 06 సంక్షేమ సాక్షి:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ సీఐ శంకర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీస్ శాఖ కట్టుదిట్ట మైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మట్కా, గుట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఇటువంటి కార్యకలాపాలకు



పాల్పడే వారెవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి తమ ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందిస్తే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖకు ముఖ్య లక్ష్యమని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తామని సీఐ శంకర్ రెడ్డి తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఉలసయ్యను వీఆర్‌కు బదిలీ చేశారు.

## బొలికొండ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి మార్చి 06 సంక్షేమ సాక్షి :** మండల పరిధిలో ని తొండపాడు గ్రామం నందు ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి వారి కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక అర్చన చేయించడం జరిగింది. గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,



ముందుగా గుమ్మనూరు ఈశ్వర్ కి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుత్తి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి...

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి...ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రమీజాబి డిమాండ్**

**దేవనకొండ మార్చి 06 సంక్షేమ సాక్షి:** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.రమీజాబి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం దేవనకొండ లో ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధిక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు.




ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ప్ గా పరిగణించి ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, నాగలక్ష్మి, రాధ,అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఫాలధార- పంచధార వద్ద విగ్రహ ప్రతిష్ఠా

# కార్యక్రమాలు ప్రారంభం

**శ్రీశైలం (దేవస్థానం) మార్చి06 సంక్షేమ సాక్షి :** ఈ నెల 8వ తేదీన ఉదయం గం. 10.00లకు దేవస్థానం పరివార దేవాలయమైన ఫాలధార -- పంచధార వద్ద శ్రీ శారదాంబా సహిత జగద్గురు ఆదిశంకరాచార్యుల నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరుగనున్నది.జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహా స్వామివారు, దక్షిణామ్నాయ శృంగేరి శారదాపీఠం వారి కరకమలములచే ఈ ప్రతిష్ఠా కార్యక్రమం జరుగనున్నది. శుక్రవారం ఉదయం గం.8.00ల నుండి ఫాలధార -- పంచధార వద్ద ఏర్పాటు చేసిన యాగశాల వద్ద ఈ ప్రతిష్ఠా కార్యక్రామాలు ప్రారశీభించబడ్డాయి. ముందుగా యాగశాల ప్రవేశం,ఆతర్వాతవేలదస్వస్తిజరిపించబడ్డాయి.అనంతరం కార్యక్రమము నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. తరువాతవృద్ధి అభ్యుదయాన్ని కాంక్షిస్తూ పుణ్యాహవాచనం జరిపించబడింది. తరువాత ప్రతిష్ఠా సంబంధి కైంకర్యాలలో ఆయా కార్యక్రమాలను నిర్వహించవలసినదిగా ఋత్వికులను ఆహ్వానిస్తూ ఋత్విగ్వరణం జరిపించబడింది. ఈ ప్రారంభ పూజలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి యం.శ్రీని వాసరావు దంపతులు పాల్గొన్నారు. కాగా ప్రతిష్ఠలో భాగంగా మండపారాధనలు , చర్వేద పారాయణాలు జరిపించబడ్డాయి. అనంతరం ప్రతిష్ఠశీచనున్న శారదాదేవి, ఆదిశంకరాచార్యులు మూర్తులకు జలాధివాసం, జరిపించబడింది. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం గం. 4.00ల నుంచి క్షీరాధివాసము, అధివాస హోమాలు జరిపించారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్ఠా కార్యక్రమాలలో శనివారం ఉదయం ధాన్యాధివాసం, సాయంత్రం పుష్పాధివాసం, శయ్యాధివాసం, అధివాస హోమాలు, జరిపించబడుతాయి.అదేవిధంగా మార్చి 8వ తేదీన ఉదయం గం.8.00ల నుంచి అధివాసహోమాలు, నేత్రోన్మీలనము, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత ఆదివారం ఉదయం గం. 11.00ల నుంచి శ్రీ శారదాంబా సహిత ఆదిశంకరాచార్యుల నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించబడుతుంది.





## నూతన చట్టాలపై అవగాహన తప్పనిసరి

**: ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి**

**పాణ్యం మార్చి 06 సంక్షేమ సాక్షి :** నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో బాధితులు,ఫిర్యాదు దారులకు పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, గంజాయి, మద్యం వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలం పరిధిలో గంజాయి,మత్తు పదార్థాలు,డ్రగ్స్ వంటి వాటిపట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అలాంటి విక్రయాలు సేవించే వారికి దూరంగా ఉండాలని అన్నారు. మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల జీవితం, ఆరోగ్యం నాశనం అవుతుందన్నారు. యువత చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. పల్లెల్లో ఉండే ప్రజలు ఎటువంటి గొడవలు పడకుండా ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై ఫజుల్లా,కానిస్టేబుల్ సూర్య,మనోహర్ పాల్గొన్నారు.




## బీసీ జన గణన తర్వాతే...

# స్థానిక ఎన్నికలు జరపాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్**

**కావలి మార్చి 06 సంక్షేమ సాక్షి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల హామీ మేరకు వెంటనే సమగ్ర కులగణన చేపట్టి, బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య, మాట్లాడుతూ విద్య,ఉద్యోగాల్లో ఏబీసీడీఈ వర్గీకరణ అమలు చేస్తున్నట్లుగానే స్థానిక సంస్థల్లోనూ బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి.ప్రభుత్వం గతంలో ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లను 34 శాతానికి పెంచి అమలు చేయాలని అన్నారు.ఏ సామాజిక వర్గం జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదు కాబట్టి తక్షణమే బీసీ కులగణన నిర్వహించి ఆ గణాంకాల ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.గతంలో ఎదురైన న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలి అన్నారు.సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్‌పై స్పష్టతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని సూచించారు.కేంద్ర స్థాయిలోనూ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అలానే బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా రిజర్వేషన్ల అంశాన్ని షెడ్యూల్-9లో చేర్చాలని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని శంకరరావు ఆకాంక్షించారు.తర్వాత కావలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంది పెనుకొండయ్య గౌడ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు పోటీ చేసే అవకాశాలను ఎక్కువ శాతం ఇవ్వాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కూడా బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉరిటి గోవిందు,రాష్ట్ర బీసీ డి ఎ అధ్యక్షులు వి సుధీర్ కుమార్ యాదవ్,కావలి పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాసులు గౌడ్, ఈసారపు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




# నూజివీడు పట్టణ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**నూజివీడు మార్చి 06 సంక్షేమ సాక్షి :** పట్టణ పరిధిలోని విసన్నపేట రోడ్డులో అనుమానాస్పద మృతదేహం కలకలం రేపింది.రహదారి పక్కన ఉన్న కల్వర్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.అయితే మృతదేహాన్ని గుర్తుపట్టకుండా ఉండే విధంగా ముళ్ళకంచ అడ్డుగా పెట్టి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.సమాచారం అందుకున్న నూజివీడు పట్టణ సీఐ సత్య శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహం పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో కేసు విచారణ పోలీసులకు సవాలుగా మారింది. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ సత్య శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఇది హత్యా? లేక ఆత్మహత్యా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.నూజివీడు లోని విసన్నపేట రోడ్డులో



అనుమానాస్పద మృతదేహం కలకలం రేపింది.రహదారి పక్కన ఉన్న కల్వర్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.అయితే మృతదేహాన్ని గుర్తుపట్ట కుండా ఉండే విధంగా ముళ్ళకంచ అడ్డుగా పెట్టి ఉండటం పలు అనుమానాలకు తావి స్తోంది. సమాచారం అందుకున్న నూజివీడు పట్టణ సీఐ సత్య శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో కేసు విచారణ పోలీసులకు సవాలుగా మారింది.ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ సత్య శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఇది హత్యా? లేక ఆత్మహత్యా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు

## శ్రీశైలం పాదయాత్ర భక్తులకు

# మెడికల్ కిట్లు పంపిణీ

**హొళగుంద మార్చి 06 సంక్షేమ సాక్షి:** శ్రీశైలం పాదయాత్ర చేసే భక్తుల కోసం మండల కేంద్రంలోని సిద్ధమల్లప్ప మెడికల్ షాపు నిర్వాహకులు సిద్ధమల్లప్ప మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు నిర్వాహకుడు సిద్ధమల్లప్ప మాట్లాడుతూ శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించడం కోసం పాదయాత్రగా వెళుతున్న భక్తులకు తమ వంతు సాయంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, గ్లూకోస్ పౌడర్, మరియు ఇతర మందులు ఆయింట్మెంట్లను ఉచితంగా సరఫరా చేయటం తమను ఎంతో సంతోషపరిచిందని అన్నారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా భగవంతుని సేవా కృపకు పాత్రులు కావచ్చని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ వీరేష్, టీ పుడి సిద్ధప్ప, మరియు గ్రామస్తులు పాదయాత్ర భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించాలి

**టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్**

**వేంపల్లె మార్చి 06 సంక్షేమ సాక్షి:** ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు పదవ హతరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు రూ 10 వేలు నగదును టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పాఠశాల హెచ్ఎం ప్రసాద్ కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన దృష్టికి తీసుకొని వస్తే అ సమస్యలను టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పారు. విద్యార్థుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కూడ పదోతరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక బద్దంగా చదవాలని కోరారు. ఉర్దూ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీలో సీటు సంపాధించాలని చెప్పారు. అనంతరం ఉర్దూ పాఠశాల తరుపున టిడిపి నేత షబ్బీర్ వలిని శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. తమ సహకారం ఎన్నడూ మరవలేమని హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గంగధర్ రెడ్డి, మహబూబ్ షరీఫ్, తక్కెల షరీఫ్, పాఠశాల కమీటి ఛైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం-జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధాల ప్రదర్శన**

**కర్నూలు మార్చి 06సంక్షేమ సాక్షి :** పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేసి, ఆయుధాల వినియోగం మరియు వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు.అలాగే జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌లలో కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు.అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా తెలియజేశారు.మహిళల భద్రత కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, శక్తి యాప్, శక్తి టీమ్ వాట్సాప్ నెంబర్ 7993485111, పోలీసు హెల్ప్‌లైన్ డయల్ 112, మహిళల భద్రత హెల్ప్‌లైన్ 181, చైల్డ్ లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి విద్యార్థులకు వివరించారు.డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, బైనాక్యులర్ వినియోగం గురించి ప్రదర్శన ద్వారా తెలియజేశారు.విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, పోలీస్ విధుల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి, ఆర్ఐ జావేద్, ఎస్సైలు శ్రీనివాస్, గోపినాథ్, తిమ్మయ్య, , ఎన్‌సీసీ విద్యార్థులు, నారాయణ, సిరాక్, సర్వే పల్లి రాధాక్రిష్ణ పాఠశాలల విద్యార్థి, విద్యార్థినిలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య హైస్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవం

**పాఠశాల ఛైర్మన్ బి చక్రపాణి రెడ్డి**

**వేంపల్లి మార్చి 06 సంక్షేమ సాక్షి :** పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో స్పోర్ట్స్ డే కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా మరియు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఛైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరుగుపందెం వంటి వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పోటీ పడి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ నిత్యం సాధన చేస్తే అసాధ్యం కూడా సాధ్యం అవుతుందని విద్యార్థులను ప్రోత్సహించారు.క్రీడలు ఆడేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమశిక్షణతో ఆడాలని విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం చక్రపాణి రెడ్డి పావురాన్ని ఆకాశంలోకి ఎగురవేసి, అది శాంతి, స్వేచ్ఛ మరియు ఐక్యతకు చిహ్నమని తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి మరియు బి.చైతన్య రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తూ చదువులోనూ, క్రీడలలోనూ ప్రతిభ కనబరచి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు కళాశాలకు...

# మంచి పేరు తీసుకురావాలి: ఎంపీ బస్తిపాటి నాగరాజు

**సంక్షేమ సాక్షి కర్నూలు :** తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించివిద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు .నగరం లోని కిసాన్ ఘాట్ వద్ద ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఎం పి.(ఎల్ ఎస్) నిధులతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు మంజూరైన బస్సును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తను ఎంపీగా గెలిచిన తర్వాత, సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది వచ్చి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే నర్సింగ్ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒక బస్సు కావాలని అడగడం జరిగిందన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీలో భాగంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద బస్సును శాంక్షన్ చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారు కాబట్టి, ప్రతి ఒక్కరూ ఈ బస్సును చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల ఇచ్చే సలహాలను పాటిస్తూ చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలకు కూడా బస్సు కావాలని కోరడం జరిగిందని, వచ్చే బడ్జెట్‌లో మెడికల్ కాలేజీకి తప్పకుండా నిధులు కేటాయించి బస్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో ఈ కాలేజీకి ఏ అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ క్లినికల్ ట్రైనింగ్, ఇతర విద్యా పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్, సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.








సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక

శనివారం 07 మార్చి, 2026

# కొడుకుకి పునర్జన్మిచ్చిన తండ్రి

**రక్తం గ్రూప్ లు వేరైన కిమ్స్ కర్నూలులో విజయవంతంగా కిడ్నీ మార్పిడి**

**రాయలసీమలోనే అత్యాధునిక సదుపాయాలతో అరుదైన శస్త్రచికిత్స**

**సంక్షేమ సాక్షి కర్నూలు :** 28 ఏళ్ల క్రితం ఆ తండ్రి కొడుకుకి జన్మిచ్చాడు, తిరగి 28 ఏళ్ల తర్వాత మళ్లీ పునర్జన్మనిచ్చాడు. ఇందుకు వేదికైంది కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు. రక్తం గ్రూప్ సరిపోకపోయినా కిడ్నీ మార్పిడి చేయడం సాధ్యమని కిమ్స్ హాస్పిటల్ కర్నూల్ వైద్యులు మరోసారి నిరూపించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మధుకృష్ణకు ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. మధుకృష్ణకు 2025లో కిడ్నీ వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అతని రక్తగ్రూప్‌ -ఏ పాజిటివ్ కాగా, కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చిన తండ్రి గోరంట్ల గారి రక్తగ్రూప్ -బీ పాజిటివ్ కావడంతో రక్తగ్రూప్ సరిపోలలేదు. దీంతో కర్నూలు, హైదరాబాద్ ప్రాంతాల్లోని పలు ఆసుపత్రులను సంప్రదించినా కిడ్నీ మార్పిడి సాధ్యం కాలేదు. అయితే 2025 నవంబర్‌లో కిమ్స్ హాస్పిటల్ కర్నూలుకు వచ్చి నెఫ్రాలజిస్టు మరియు ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డా. కె. అనంతరావును సంప్రదించారు. రోగిని పూర్తిగా పరిశీలించిన అనంతరం ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయవచ్చని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక వైద్యపద్ధతులు అనుసరించి ఫిబ్రవరి 13, 2026న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ఫిబ్రవరి 21న రోగిని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం బాగుండగా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి 1 ఎమ్జి/డెసిలీటర్‌గా ఉంది. ఈ శస్త్రచికిత్సలో డా. కె. అనంతరావు, డా. వై. మనోజ్ కుమార్, డా. ఉమా మహేశ్వరరావు, డా. అక్తర్, డా. భువనేశ్వరి తదితర వైద్యుల బృందం పాల్గొన్నారు. ఈ శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. అనంతరావు. రక్తగ్రూప్ సరిపోని పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి చేయడం సాంకేతికంగా చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ముందుగా రోగి శరీరంలో ఉన్న యాంటీబాడీలను తగ్గించే ప్రత్యేక చికిత్స (డీసెన్సిటైజేషన్) చేయాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్లను నివారించేందుకు వ్యాక్సిన్లు ఇవ్వడంతో పాటు, కొత్త యాంటీబాడీలు ఏర్పడకుండా ఉండేందుకు రిటుక్సిమాబ్ అనే ఇంజెక్షన్ ఇస్తారు. అలాగే శరీరంలో ఉన్న యాంటీబాడీలను తొలగించేందుకు ప్లాస్మా ఎక్స్ఛేంజ్ వంటి ప్రక్రియలు నిర్వహిస్తారు. యాంటీబాడీ స్థాయి 1:4 కంటే తక్కువకు వచ్చిన తర్వాతే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేపడతారు. ఇలాంటి అత్యాధునిక చికిత్సలు, సదుపాయాలు చాలా పెద్ద ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉండవు. అయితే ప్రస్తుతం ఈ అన్ని సదుపాయాలు కిమ్స్ హాస్పిటల్ కర్నూల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ఇప్పటివరకు 80కు పైగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. వీటిలో పిల్లలకు చేసిన మార్పిడి, స్వాప్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్లు, కెడావర్ ట్రాన్స్‌ప్లాంట్లు మరియు హైరిస్క్ ట్రాన్స్‌ప్లాంట్లు ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలోని కిడ్నీ రోగులకు ఇది ఒక మంచి అవకాశం. కిడ్నీ మార్పిడి కోసం మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు కర్నూలులోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.




# విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు కృషి

**కొలిమిగుండ్ల సంక్షేమ సాక్షి :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాపులపల్లె లో ఈ రోజు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు



ముఖ్యఅతిథిగా లిశ్రీలి లియడమకంటి తులసి రెడ్డిలి గారు హాజరు కావడం జరిగింది... ఈ విద్యా సంవత్సరం ఒక విద్యార్థితో పాఠశాల మొదలుకావడం జరిగినది.... ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ 2025 నందు అత్యధిక మార్కులు సాధించి లిమైజున్‌లి బిలిలి మేడం గారు ఈ పాఠశాలను ఎంచుకోవడం జరిగినది.... మేడం గారు జాయిన్ అయిన తర్వాత ఈ పాఠశాల యొక్క విద్యార్థుల నమోదు పెంచడం కొరకు కాపులపల్లె గ్రామ సర్పంచ్ శ్రీ లియడమ కంటి తులసి రెడ్డిలి గారి సహకారం తో ప్రధానోపాధ్యాయులు లిమైజున్ బిలి మేడం గారు మరియు జ=మీ లికే శివరామ మద్దిలేటిలి గారు నిత్యం విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమవుతూ గత నెలలో మండల విద్యాశాఖ అధికారిని లిశ్రీమతిలిపి స్వరూపలి మేడం గారి అధ్యక్షతన గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి విద్యార్థుల నమోదు పెంచడం కొరకు కృషి చేయడం జరిగినది.. ఆనాటి నుండి ప్రధానోపాధ్యాయులు వారు జ=మీ గారు గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చించి వారి పిల్లలను పాఠశాలలో నమోదు చేయడం కొరకు కృషిచేసిరి. ఈనాటికి ఈ పాఠశాల యొక్క నమోదు 6 మంది విద్యార్థులకు చేరడం జరిగినది.... ముఖ్యంగా ఇందుకోసం సహకరించిన గ్రామ సర్పంచ్ లియడమ కంటి తులసి రెడ్డిలి గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిరి.... ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లియడమ కంటి తులసి రెడ్డిలి గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో గతంలో ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తూ ఉండిరి... అట్లాగే వచ్చే విద్యా సంవత్సరం నకు విద్యార్థుల నమోదు పెంచి ఇద్దరు టీచర్ల పోస్టులు వచ్చే విధంగా కృషి చేయవలెనని ప్రధానోపాధ్యాయుల వారిని కోరడమైనది.... ధన్యవాదములు..

### వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల

# వివాహ పరిచయ వేదికను విజయవంతం చేద్దాం

**తిరుపతి (సంక్షేమ సాక్షి) :** తిరుపతి లోని నేషనల్ హైవే పక్కన తన్నపల్లి క్రాస్ అదిత్ గ్రాండ్ ఎదురుగా తాజ్ హోటల్ దగ్గర ఈ నెల 8న వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమ పోస్టర్ ను వన్నియకుల క్షత్రియ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియలు రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. వన్నియకుల క్షత్రియ లను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు వన్నియకుల క్షత్రియలు ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ వేదికను నిర్వహిస్తున్నమన్నారు. అన్ని అంశాల్లో వన్నియకుల క్షత్రియలు ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వన్నియకుల క్షత్రియలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ నెల 8న నేషనల్ హైవే పక్కన తన్నపల్లి క్రాస్ అదిత్ గ్రాండ్ ఎదురుగా తాజ్ హోటల్ దగ్గర నిర్వహించే వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనంలోవన్నియకుల క్షత్రియలు సోదరులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంఘం యొక్క ఉద్దేశ్యము వన్నియకుల క్షత్రియలలో బాగా వెనకబడిన వారికి ఆర్థిక సహాయం, స్కాలర్షిప్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్మెంట్, సొంత వ్యాపారాలను ప్రారంభించాలని ఆసక్తి ఉన్న వ్యక్తులకు ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు.

### అరకు కాఫీ షాపును ప్రారంభించిన

# ఎంపీ బస్తిపాటి నాగరాజు

**సంక్షేమ సాక్షి కర్నూలు :** అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాపు ను ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ అరకు కాఫీ ప్రాముఖ్యతను పెంచడానికి ప్రభుత్వం ఇప్పటికే పార్లమెంట్ ప్రాంగణంలో మరియు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారని, అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో కూడా స్టాల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు..ప్రతి ఒక్కరు రుచికరమైన అరకు కాఫీని తాగి గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచాలని ఆయన కోరారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి తులసి దేవి , తదితరులు పాల్గొన్నారు.






### లక్ష్మీపురం రోడ్డు టీజీఆర్ కన్వెన్షన్ హాల్‌లో

# ఘనంగా వివాహ వేడుక

**సంక్షేమ సాక్షి కర్నూలు :** లక్ష్మీపురం రోడ్డు నందు గల టీజీఆర్ కన్వెన్షన్ హాల్‌లో వడ్ల వీరేష్ ఆచారి – వసుంధరల వివాహ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి జనార్ధన్ ఆచారి 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర కూడా పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించారు.





# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**సంక్షేమ సాక్షి శ్రీశైలం :** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



### వేసవికి ముందస్తు...

# ఉపశమన చర్యలు

**కూడళ్లలో హరిత పందిర్లు, చలివేంద్రాల ఏర్పాటు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

**సంక్షేమ సాక్షి కర్నూలు :** ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పాయింట్ల వద్ద హరిత పందిళ్లు (గ్రీన్ షేడ్ నెట్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ నుండి బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన కూడళ్లు, వెంకటరమణ కాలనీలో ట్రాఫిక్ పాయింట్లు, నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయం వద్ద పార్కింగ్ ప్రదేశం వంటి చోట్ల హరిత పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాల ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, డిఈలు, ఏఈలు ఉన్నారు.



# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**సంక్షేమ సాక్షి శ్రీశైలం :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం అనగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.





### జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పై దాడి చేసిన వారిపై వెంటనే....

# ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి : మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు

**సంక్షేమ సాక్షి కర్నూలు :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన దాడి చేసిన వారి పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కే బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ ఢిల్లీలో ఏఐ సమ్మిట్ లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏదో చేశారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం భావ్యం కాదని నిరసన తెలుపుకోండి కానీ దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ దాడులు చేయడం ఏమిటని, ప్రభుత్వం మీదే కదా అని ప్రశ్నించారు. దాడులు చేయడం ఎంత అవివేకము ఒకసారి ఆలోచించండని తప్పులు చేస్తే మీ ప్రభుత్వమే కదా కేసులు పెట్టుకోండి కానీ ఇలా దాడులు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ అగ్ర నాయకుల పైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పైన ఎన్నో అక్రమ కేసులు పెట్టారని కేసులు పెట్టడం మీకు కొత్త కాదని ఈ సంఘటనలో జరిగిన దానికి కేసులు పెట్టుకోండి కానీ ఇలా దాడులు చేయడం ఏమిటని బీజేవైఎం నాయకులకు ఒకటే చెబుతున్నామని సత్ప్రవర్తనతో చేయాలని న్యాయం కోసం పోరాడాలని కానీ ఇలా రౌడీయిజం చేయడం సమంజసం



కాదని కాంగ్రెస్ వారిని చొక్కాలు విప్పి కొడతామని అన్నారని, ఆ నాయకులకు ఒకటే ప్రశ్న మీకు దమ్ము ధైర్యం ఉంటే ఎక్కడికి రావాలో చెప్పాలని ఎక్కడికైనా సిద్ధంగా ఉన్నామని. మీ ప్రభుత్వమే కదా ఢిల్లీలో జరిగిన సంఘటనకు కేసులు పెట్టుకోవాలని కానీ కర్నూలు, అనంతపురం, విజయవాడ కార్యాలయాల పైన దాడులు జరపడం సమంజసం కాదని గతంలో ఎన్నడూ ఇలాంటి దాడులు జరగలేదని ఫ్లెక్సీలను కత్తులతో చింపుతారా అని ప్రశ్నించారు. ఈ విధంగా చేయమని మీ నాయకులు ఎవరైనా చెప్పారా అని ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేయమని ఎవరు చెప్పారని మీ అభివేకంతో చేస్తున్నారని క్రూరమైన మనసుతో చేస్తున్నారని మా జిల్లా అధ్యక్షులు క్రాంతి నాయుడు ఒక రోజు ముందే పోలీసులకు, జిల్లా ఎస్పీ తెలియజేశారని ఆఫీసుకు రక్షణ కల్పించాలని కంప్లైంట్ ఇచ్చారని. పోలీసు వారు రక్షణగా వచ్చారని కానీ పోలీసు వారి సమక్షంలోనే ఇలా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని 14 రోజులైనా ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని నమోదు చేయకపోవడానికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కనుక దోషులను త్వరగా అరెస్టు చేసి శిక్షించాలని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఈ సంఘటనపై రాజీ పడే ప్రసక్తే లేదని రాజీ కావాలని రాయబారాలు పంపుతున్నారని కానీ నిందితులకు శిక్ష పడే వరకు రాజీ అయ్యే ప్రసక్తే లేదని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని బాబు రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు యం ఖాసిం వలి, అనంతరత్నం మాదిగ, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, డిసిసి మాజీ సెక్రెటరీ వెల్దుర్తి శేషయ్య, షేక్ రిజ్వాన్ మొదలగు వారు పాల్గొన్నారు.

Printed, Edited, Published and Owned by KURUVA SRINUVASULU, Printed at Uttejitha Publications# 48-80 1 U2, Budhwarapet, A.camp, Kurnool-518002, A.P.,
Publeshed from H.No. 91/4-31-3-1B BAAJI NAGAR Kurnool-518006, AP, RNI APTEL/2022/82637,Cell: 9951813334, e-mail : sankshemasaakshi@mail.com